# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




యనమలతో సానా కృతజ్ఞతా భేటీ

లోపలి పేజీలో


ఏలూరు | సంపుటి:01 | సంచిక:02 | గురువారం | డిసెంబర్ 12, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Ananthapuramu, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# రంగా ఏమిటీ శ్రీరంగనీతులు

-ఏది చిన్నది ...ఏది పెద్దది...
-నాడు నార్ల చెప్పింది నాటకమా లేక మీ...?
-పత్రికల్లో తేడాలెందుకు...
-8 సభ్యులుండి 8 జిల్లాల్లో కమిటీలు తీసుకుంటే నే గొప్పవారా
-పరాయి రాష్ట్రంలో ఉండి ఇక్కడ పెత్తనాలా..
-ఇక్కడ సంపాదకులకు చావ సచ్చిందా...
-ఎంప్యాన్మెంట్ ఉంటే ఏదయినా చేయొచ్చా..
-మీ సంఘాలు మీ సంచి నింపుకోవడానికా కాదా..
-ఎంప్యాన్మెంట్ లోనే ఎన్ని సంఘాలో మరి...
-మీకు కూడా ఏకాభిప్రాయం లేదా...
-సమాచార శాఖలో మీదే పెత్తనమా..
-మీరు చెప్పిందే వినాలా లేకుంటే అన్నిటికీ అడ్డంకులే నా
-మీ చిత్తశుద్ధి ఆచరణలో ఉందా లేదా..
-ముష్టి పనులు చేస్తూ మళ్లీ మాయమాటలేల
-ఎవరికి చెప్పేది మీ శ్రీరంగనీతులు ...
-చెప్పేది ఒకటి చేసేది ఇంకొకటా..
-ముష్టియుద్ధాలపై ముఖ్యమంత్రి కార్యాలయం ఆరా..
-అబ్బే అంటున్న ఉన్నతాధికారులు..
-మీరేమి సంపాదకులంటూ ఛీత్కారాలు..
-ఎవరి స్వలాభం కోసం ఈ సంఘాలని మండిపాటు..

-ఇదేమి పత్రికా వ్యవస్థ అంటూ అధికారుల ఆశ్చర్యం..
-అక్రిడేషన్ కమిటీలో అక్రమాలకు అడ్డుకట్టకు ఆలోచనలు...
-ఏమిటా గందరగోళం... ఎవరు దీనికి కారణం..

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... ” అని చెప్పిన పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు. పత్రికను పైకి తేవడానికి నార్ల అనేక కొత్త ఒరవడులు ప్రవేశపెట్టారు.ఎడిటరైన వాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధుడు నార్ల. ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయతీగా, నిర్భీతిగా ఉండాలని కోరే మేటి పాత్రికేయుడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని కుండ బద్దలుగొట్టినట్లు చెప్పడం నార్లవారికే చెల్లింది. “ఏ ఎండకు ఆ గొడుగు పట్ట నేర్చినవాడు ఏమైనా కావచ్చునేమో కానీ, నిజమైన ఎడిటర్ కానేకాడు.” అని నిష్కర్షగా చెప్పేవారు. కానీ నేడు అదే పత్రికా సంపాదకుల మంటూ తమ సంచులు నింపుకోవడానికి రాష్ట్రంలో ఉన్న సంపాదకులను చిన్న చూపు చూసేలా చేస్తూ తమ స్వార్థం కోసం అందరిని సంక నాకించే ప్రయత్నం చేస్తున్నారు కొందరు సంఘాల నేతలు. ఏది కూడా సున్నా నుండి మొదలై ఒకటి నుండి ఒక్కొక్క మెట్టు ఎక్కుతారే తప్ప ఒక్క సారి అన్ని మెట్లు ఎక్కడం అసాధ్యం అన్న ఆలోచన లేకపోగా ఎదిగే వారిని అనగ ద్రోక్కాలని చూడటం ఎంతవరకు సమంజసమో అర్థం కావడం లేదు. ఒకనాడు పత్రికా గొప్పతనం పై నార్ల చాలా క్లుప్తంగా చెప్పారు.

మిగతా 2లో

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఆంధ్రప్రదేశ్ లో పదోతరగతి పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ ను తాజాగా విద్యాశాక మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. వచ్చే ఏడాది మార్చి 17 నుంచి 31 వరకు పదో తరగతి పరీక్షలు జరుగను న్నాయి. మార్చి 17న ఫస్ట్ లాంగ్వేజ్, 19న సెకండ్ లాంగ్వేజ్, 21న ఇంగ్లీషు, 24న మ్యాథ్స్, 26న ఫిజిక్స్, 28న బయోలజీ, 31న సోషల్ పరీక్షలు జరుగను న్నాయి.విద్యార్థులు చదివేందుకు వీలైనంత సమయం తీసుకొని మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటి నుంచే ఒక టైమ్ టేబుల్ ఏర్పాటు చేసుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలని.. పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పదో తరగతి మార్కులు చాలా కీలకమని మంత్రి లోకేష్ తెలిపారు.

# బాబు వచ్చాడు.. బాదుడే బాదుడు

ఉమ్మడి ప్రకాశం జిల్లా వైయస్ఆర్‌సీపీ ప్రజాప్రతినిధులతో వైయస్ జగన్ సమావేశం



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి: చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజలపై బాదుడే..బాదుడు మొదలైందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలు, మోసాలపట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ప్రతీ నెలా ఒక్కో అంశాన్ని పట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ ఉమ్మడి ప్రకాశం జిల్లా వైయస్ఆర్‌సీపీ ప్రజాప్రతినిధులతో వైయస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ పార్టీ నేతలతో మాట్లాడారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ఎప్పుడూ చూడని వ్యతిరేకత ఈ ప్రభుత్వం పట్ల కనిపిస్తోంది. మనకున్న వ్యక్తిత్వం, విశ్వసనీయత వల్లే మనం రేపు మళ్లీ అధికారంలోకి వస్తాం. చంద్రబాబు అబద్ధాలు, మోసాలపట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు.

మిగతా 2లో




# పెత్తందార్లం కాదు.. ప్రజాసేవకులం

2




-‘పీపుల్ ఫస్ట్’ మన విధానం
-హెల్తీ, వెల్తీ, హ్యాపీ మన నినాదం
-మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం
-వైసీపీ హయాంలో పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా
-గూగుల్‌తో ఎంవోయూ గేమ్ చేంజర్
-13న స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్ విడుదల
-పాలనలో మరింత వేగం పెంచుదాం
-రెండవ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

-ప్రజల మేలు కోసం... రాష్ట్రం బాగు కోసం సమష్టిగా పని చేద్దాం
-పాలసీలు బలంగా చేసినా, అమలు చేసే బాధ్యత మీపైనే ఉంది
-గత పాలకులు వ్యవస్థలను నాశనం చేశారు



# గత ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థల మూలాలు కదిలిపోయాయి

2

-గత ప్రభుత్వ హయాంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల తీరు చూస్తే ఆశ్చర్యంగా ఉండేది
-గాడిలో పెట్టేందుకే మాకు సమయం సరిపోతోంది
-క్షేత్ర స్థాయిలో తప్పులను నియంత్రించే బాధ్యత కార్యనిర్వాహక వర్గానిదే
-రాజ్యాంగబద్ధంగా పని చేస్తే ప్రభుత్వ మద్దతు ఉంటుంది
-ప్రజల్లో చైతన్యం మెండుగా ఉంది.. తప్పు జరిగితే తిరగబడతారు జాగ్రత్త
-సరికొత్త ఆంధ్రప్రదేశ్ కోసం సమన్వయంతో ముందుకు వెళ్దాం
-జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# ఆర్బీఐకి కొత్త గవర్నర్.. బాధ్యతలు స్వీకరించిన సంజయ్ మల్హోత్రా

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన గవర్నర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి, రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్బీఐ 26వ



గవర్నర్‌గా ఆయన ఇవ్వాళ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి దాకా గవర్నర్‌గా సేవలందించిన శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగిసింది. ఈ క్రమంలోనే ఆయన స్థానంలోకి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ మల్హోత్రాను మోదీ సర్కారు తీసుకొచ్చింది. నిన్న శక్తికాంత దాస్ పదవీ విమరణ చేయడంతో.. ఆర్బీఐ తదుపరి గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. నేటి నుంచి మూడేండ్లపాటు ఆయన ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు.కాగా, ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్‌ను పూర్తిచేసిన సంజయ్ మల్హోత్రా.. అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని సైతం పొందారు.




ప్రజాభూమి

## వాట్సాప్ ద్వారా 153 పౌర సేవలు.. మంత్రి లోకేష్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వాట్సాప్ ద్వారా 153 పౌర సేవలు అంటూ మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందించే అంశం పై కలెక్టర్ల సదస్సులో మంత్రి నారా లోకేష్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇక నుంచి వెబ్ సైట్ ద్వారా ప్రభుత్వ సమాచారం అంతా వచ్చేలా కార్యచరణ సిద్ధం చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. జనన, మరణాల ధృవీకరణ పత్రాల జారీకి పాటిస్తున్న విధానం పై సమీక్షించాలన్నారు. విద్యాశాఖలో ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ ఎకౌంట్ రిజిస్ట్రీ ఐడీ జారీ సమయంలో ఎదురైన ఇబ్బందులను ప్రస్తుతం మార్పు చేసి సరి చేస్తున్నట్టు తెలిపారు. విధానాలను సగం నుంచి డిజిటలైజ్ చేయడమే కాకుండా పూర్తిగా వాటి ప్రాసెస్ ను రీ-ఇంజినీరింగ్ చేయాల్సి ఉందని చెప్పారు.

ప్రస్తుతం ప్రపంచంలో యూఏఈ మాత్రమే ఒకే ప్లాట్ ఫాం పై పౌరసేవలు అందిస్తోందన్నారు. ప్రభుత్వ సమాచారం ఒకే చోట ఉండేవిధంగా www.ap.gov.in అధికారిక వెబ్ సైట్ లో పొందు పరుస్తామని వెల్లడించారు. 153 పౌర సేవలు వాట్సాప్ ద్వారా ఇచ్చేందుకు వీలుగా కార్యచరణ సిద్ధం చేశామన్నారు.

# రంగా ఏమిటీ శ్రీరంగనీతులు

మొదటిపేజీ తరువాయి

కానీ సంపాదకులే తోటి సంపాదకులను చిన్న చూపు చూస్తూ వారిది చిన్నది మాదే పెద్ద పత్రిక లంటూ పైగా ఎంప్యాన్మెంట్ ఒక సంజీవిని లాగా చూపిస్తూ పొద్దుకు పది మార్లు సమాచార శాఖ అధికారులతో చెట్టాపట్టాల్ వేసుకుని ఊసుపోనీ కబుర్లు చెప్పుకుంటు చివరికి వారికే అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవడం ఎంత వరకు సమంజసమో అర్థం కావడం లేదు.ఓకే తమకు ఇష్టమొచ్చి నట్లు చేసుకోవచ్చు దానిని ఎవరూ కాదనరు.నిబంధనలకు నీళ్లొదిలి పరాయి రాష్ట్రంలో ఉంటూ నిస్సిగ్గుగా ఇక్కడ పెత్తనాలు వెలగబెడుతు మళ్ళీ రంగ రంగ శ్రీరంగ అంటూ నీతులు చెబుతుంటే ఇక్కడి సంపాదకులు ఎవరి మూతులు నాకుతున్నారో మరి. ఇప్పటికే పతనమవుతున్న పత్రికా రంగంలో అనేక అవమానాలను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి ఉన్నది ఎంత ఎంత మంది అందులో ఎన్ని చీలికలు అయ్యాయి అనేది లేకుండా మాది ఎంప్యాన్మెంట్ మాకు అన్ని కావాలి వారికి ఇవి ఇవ్వద్దు,వీరికి ఇవి ఇవ్వద్దు అని కుంటి సాకులు చెబుతూ పరాయి రాష్ట్రంలో ఉంటూ ఈ రాష్ట్రంలో ఉన్న పత్రికల మనుగడ ప్రశ్నర్థకంగా చేయడానికి కుట్రలు చేయడం ఎంతవరకు సమంజసం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే జర్నలిస్టుల జీవితాలు సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో జర్నలిస్టుల పేరుతో సంఘాలు దోపిడీ చేస్తుంటే తగుదునమ్మా అంటూ వీరి ముష్టివేసాలు మరీనూ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని సంస్కరణలతో ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు, యువ మంత్రి నారా లోకేష్ పత్రిక ల మనుగడ పై జర్నలిజం పట్ల క్షుణ్ణంగా అవగాహన కలిగిన సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నేతృత్వంలో అన్ని సమస్యలపై సమగ్ర నివేదిక తీసుకుంటుంటే ఎక్కడ వీరి లోపభూయిష్టంగా ఉన్న విధానాలు బైట పడతాయని ఆ సంఘం వద్దు ఈ సంఘం వద్దు మేమే ముద్దు మాకిస్తే మొత్తం నాకేస్తాం అంటూ నాటకాలు ఆడుతుంటే నవ్విపోతుంది పత్రికా లోకం.సచ్చుబడిపోతుంది సంపాదక లోకం.ఏమి చర్యలు తీసుకోవాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు అధికార యంత్రాంగం. అయినా ఆగలేదు వీరి అఘాయిత్యాలు.అందుకే అబ్బే అంటుంది అత్యున్నత స్థాయి అధికారులు. అన్ని వివరాలు సేకరిస్తున్నారు అక్రిడేషన్ కమిటీలో అక్రమాలు జరగకుండా చూడలని.అందుకే అన్ని వినతి పత్రాలను వివరంగా చూస్తూ అన్ని విషయాలపై ఆలోచన లో పడి ఎక్కడ అన్యాయం జరుగుతుంది ఇదెక్కడి పత్రికా వ్యవస్థ అంటూ పైకి అనలేదుకాని లోన ఛీత్కరించుకుంటున్నారు చీఫ్ మినిష్టర్ కార్యాలయ వర్గాలు. దీనితో చిన్న బోతున్నాయి చిల్లర పనులకు అలవాటు పడి చిన్న పత్రికల సంపాదకులపై చిన్న చూపు చూసే వారికి.ఒట్టి కబుర్లు చెప్పి లోగుట్టు దాచుకున్న వారికి.అందుకే"నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోనిమారదు లోకం మారదు కాలంగాలి వాటు గమనానికి కాలి బాట దేనికిగొర్రెదాటు మందకి మీ జ్ఞానబోధ దేనికియే చరిత్ర నేర్చుకుంది పచ్చని పాఠంయే క్షణాన మార్చుకుంది జిత్తుల మార్గంరామబాణమా ర్పిందా రావణ కాష్ఠంకృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రంనిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవా న్నిపాత రాతి గుహలు పాల రాతి గృహాలయి నాఅడవి నీతి మారిందా ఎన్ని యుగాలయినా వేట అదే వేటు అదే నాటి కథే అంతానట్టడ వులు నడివీధికి నడిచొస్తే వింతాబలవంతులె బ్రతకాలని సూక్తి మరవకుండాశతాబ్ధాలు చదవలేదా ఈ అరణ్యకాండనిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని "అంటూ నిజమైన జర్నలిస్టుల సంఘాలు,పత్రికా సంపాదకులు సంఘాలు ఐక్య పోరాటానికి పిలుపుని స్తున్నాయి.ఈ ఐక్య కార్యాచరణతో ముఖ్యమంత్రి కి అన్ని విషయాలు సవివరంగా వివరించి పొరుగు రాష్ట్రాల పరాయి పెత్తనం,నవ్యాంధ్రప్రదేశ్ లో చిన్న, వార, మాస,దిన పత్రిక ల మనుగడ తో పాటు వ్యవస్థ లో ఉన్న లోపాలను వెలికి తీసి నేతల వెతలను కథలుగా క్లుప్తంగా తెలియపరిచి అటు పత్రిక ల ఇటు జర్నలిస్టుల సంక్షేమమే పరమావదిగా ముందుకు సాగడానికి అడుగుల పడుతున్నాయి.

అప్పుడు తెలుస్తుంది...

"ఔను నిజం, ఔను నిజంఔను నిజం, నీవన్నది,నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం!లేదు సుఖం, లేదు సుఖం,లేదు సుఖం జగత్తులో!బ్రదుకు వృథా, చదువు వృథా,కవిత వృథా! వృథా, వృథా!మనమంతా బానిసలం,గానుగలం, పీనుగలం!వెనుక దగా, ముందు దగా,కుడి యెడమల దగా, దగా!బ్ర తుకు ఛాయ, చదువు మాయ,కవిత కరక్కాయ సుమీ!లేదు సుఖం, లేదు రసం,చేదు విషం జీవఫలం!జీవఫలం చేదువిషం,చేదు విషం, చేదు విషం!ఔను నిజం, ఔను సుమా,ఔను నిజం నీవన్నది!నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం!"అని సిరివెన్నెల మాటలు చక్కగా కనివిప్పు కలిగించి కలం కు సలామ్ అంటారు అందరూ..చూడాలి మరి ఈకుట్రలు కుతంత్రాలు కాలాన్ని ఎంత వరకు అనక ద్రోక్కే ప్రయత్నం చేస్తాయో.

# పెత్తందార్లం కాదు.. ప్రజాసేవకులం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుడిలా పనిచేయాలని, 'పీపుల్ ఫస్ట్' అనేది మన విధానమని, 'హెల్తీ-వెల్తీ-హ్యాపీ' మన నినాదం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్లతో అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడాలని చెప్పారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వ కంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజాభి ప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం, ప్రజల వినతుల వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ప్రాధామ్యాలుగా ఉండా ల న్నారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, 26 జిల్లాలకు చెందిన కలెక్టర్లతో రెండవ జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి గడిచిన 6 నెలల పాలనపైనా, భవిష్యత్ ప్రణాళి కలపైనా చర్చించారు.

**మార్పు మొదలైంది.. వెలుగులు చూస్తున్నాం :**

ఆరు నెలల్లో మనమంతా రెండోసారి సమావేశం అయ్యామని అయితే మొదటి సమావేశానికి రెండవ సమావేశానికి స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మొదటి సమావేశం నాటికి రాష్ట్రంలో చీకట్లు నెలకొనగా, అవి మెల్లిగా పోయి రెండో సమావేశం కల్లా వెలుగు రావడం మొదలైందని చెప్పారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందని, విధ్వంసం జరిగిన రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం రూ. పది లక్షల కోట్ల పైనే అప్పులు-బకాయిలు మిగిల్చి వెళ్లడమే కాదు, రెండేళ్ల పాటు రాష్ట్రానికి వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిం చామని, సంక్షేమం-అభివృద్ధి వైపు వడిగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా చేశారని.. ఇలా అన్నింటినీ ఒకొక్కటిగా సరిది ద్దుతున్నామని.. ఇందులో జిల్లాల కలెక్టర్లు చురుకైన పాత్ర పోషించాలని చెప్పారు. పీ 4 పాలసీ, జీరో పావర్టీ, ఉద్యోగాలకల్పన, జనాభావృద్ధి, జల సంరక్షణ, వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించడం – రైతులకు లాభాలు పెంచడం.. తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని సూచించారు.

**కూకటి వేళ్లతో సహా తొలగించండి :**

గత ప్రభుత్వంలో భూ అక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందని.., ఇప్పుడు వాటిని కూకటి వేళ్లతో సహా తొలిగించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదని, ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దని, విశ్వసనీయ తను - నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని ముఖ్యమంత్రి మార్గదర్శనం చేశారు.

**నిరూపించుకునే అవకాశమిస్తున్నాం :**

పాలనలో కూడా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' రావాలని, ప్రభుత్వ నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాల కలెక్టర్లు ఒకరితో ఒకరు పోటీ పడితేనే ఫలితాలు ఆశించినట్టుగా వస్తాయన్నారు. మిమ్మల్ని మీరు నిరూపించుకు నేందుకు అందరికీ అవకాశం ఇస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాకు ఏడు నియోజ కవర్గాలే ఉన్నందున పాలన సులభతరమేనని, మానవ వనరుల అభివృద్ధి నుంచి శాంతి భద్రతల అమలు వరకు అన్నింటా సమర్థత చూపాలన్నారు. డబ్బులు లేవని అభివృద్ధి పనులు ఆపొద్దని, వినూత్నంగా ఆలోచించి ముందుకు సాగాలని, వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి పరిపూర్ణత రావాలన్నారు. పనిచేయని వాళ్లతో పనిచేయించాలని.. అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు చెప్పారు.

**ఫలితాలు ఆలస్యమైనా కర్తవ్యం మరవొద్దు :**

కొన్నిసార్లు ఫలితాలు వెంటనే రాకపోవచ్చని, అలా అని నిరుత్సాహ పడకుండా పనిచేస్తే ఎప్పటికైనా అనుకున్నది సాధిస్తామని... ఇటీవల ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనను ముఖ్యమంత్రి ఇందుకు ఉదహరించారు. లోకేష్ అమెరికా పర్యటన ఫలితంగా ఇప్పుడు రాష్ట్రానికి గూగుల్ వంటి సంస్థ విశాఖపట్నం రావాలని నిర్ణయించిందని చెప్పారు. ఇందుకు సంబంధించి బుధవారం గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందన్నారు. రాష్ట్రంలోని యువతతో సహా అందరికీ డిసెంబర్ 11 ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ ద్వారా విశాఖపట్నం రూపురేఖలు మారి, రాష్ట్రానికి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. డేటా సెంటర్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ వంటివి వస్తే ప్రపంచం చూపు విశాఖ వైపు ఉంటుందన్నారు. నాలెడ్జ్ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి అనుకుంటున్నామని, ఆర్టీజీఎస్‌తో గూగుల్‌ని అనుసంధానం చేస్తున్నట్టు, ఇది ప్రభుత్వంలో పెద్ద మార్పు తీసుకువస్తుందని అన్నారు.

**మారిన పరిస్థితులతో భారీగా పెట్టుబడులు :**

అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై 7 శ్వేత పత్రాలు విడుదల చేశామని, 20 పాలసీలు తీసుకువచ్చామని.. ఇవన్నీ చూసి రూ. 4 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, వీటి ద్వారా 4 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయని వివరించారు. అమరావతి అభివృద్ధికి రూ. 31 వేల కోట్లు సమకూర్చామని, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

**పింఛన్ల పంపిణీలో మనదే రికార్డు :**

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా 64 లక్షల మంది పేదలకు పింఛన్లు ఇస్తున్నామని, ప్రతీ ఏడాది 33 వేల కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దీపం - 2 కింద ఇప్పటికే 40 లక్షల సిలిండర్లు పేద కుటుంబాలకు అందించామని అన్నారు. రాష్ట్రంలో 199 అన్న కేంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. 43 వేల పాఠశాలల్లో కోటి 20 లక్షల మందితో నిర్వహించిన పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ విజయవంతమైందని, 16 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

**రెవెన్యూ సదస్సులతో శాశ్వత పరిష్కారం :**

ప్రజల నుంచి మనకు వచ్చే వినతుల్లో అత్యధికంగా 60 శాతం భూసంబంధితమైనవే ఉంటున్నాయని అందుకే భూ సమస్యలు పరిష్కరించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టును తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు రెవెన్యూ సదస్సులను నామమాత్రంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పదే పదే అర్జీలు పట్టుకుని తిరిగే పరిస్థితి పోవాలని, బాధిత వర్గాలకు ఎలా న్యాయం చేయాలనేది అధికారులు ఆలోచించి పనిచేయా లని ముఖ్యమంత్రి అన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రస్తుతం పని చేస్తున్న విధానంతో మార్పు రాదని, తనకు వచ్చిన అర్జీని ఆర్డీవో తాసీల్దార్‌కు పంపితే సమస్య పరిష్కరించినట్లు కాదన్నారు. సంతృప్తికరమైన పరిష్కారం చూపితేనే ప్రజల నుంచి సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్నిసార్లు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల్లో వ్యతిరేకత మొదలు అవుతుందన్నారు.

**సంక్రాంతి కల్లా రహదారుల మరమ్మతులు :**

ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, 48 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నామని, ఐదేళ్లలో పాడైన రోడ్లన్నింటికీ మరమ్మతులు చేస్తున్నామని.. సంక్రాంతి కల్లా గుంతలు పూడుస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

గూగుల్ సాయంతో విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగును కనుగొన్నామని, సాయిల్ టెస్టింగ్, సాయిల్ హెల్త్ వంటి వాటికి కూడా టెక్నాలజీ సాయం తీసుకుంటామ న్నారు.

**స్వర్ణాంధ్ర – 2047 విజన్‌తో పాలన :**

స్వర్ణాంధ్ర విజన్ – 2047ను ఈనెల 13న ఆవిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ స్థాయిలో విజన్ రూపొందించామని దాని ఆధారంగా పాలన సాగాలన్నారు. 15 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు ఫలితాలు రాబట్టాల్సి ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా, మంత్రులు హాజరయ్యారు.

# బాబు వచ్చాడు.. బాదుడే బాదుడు

మొదటిపేజీ తరువాయి

అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ప్రతీ నెలా ఒక్కో అంశాన్ని పట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేషన్ బియ్యం వ్యవహారంపై వారి కథనాలు, మాటలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. అసలు అధికారంలో ఎవరున్నారు అని సందేహం వస్తోంది. రాష్ట్రంలో అధికారం మారి ఏడు నెలలు అయ్యింది. మంత్రులు వాళ్లే, అధికారులు వాళ్ల మనుషులే, చివరకు చెక్‌పోస్టులు వాళ్లు పెట్టినవే ఉన్నాయి. కాకినాడ పోర్టులో కస్టమ్స్ వాళ్లు, భద్రతా సిబ్బంది వాళ్లే ఉన్నారు. అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ వాళ్లే ఉన్నారు. మరి ఎవరి మీద నిందలు వేస్తారు?.. ఎవరి మీద దుష్ప్రచారం చేస్తారు? అని ప్రశ్నించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల సొంత వియ్యంకుడు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారు. కానీ, ఆ షిప్ దగ్గరకు మాత్రం డిప్యూటీ సీఎం వెళ్లలేదు. బియ్యం ఎగుమతిలో ఏపీ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది. దశాబ్దాలుగా బియ్యం ఎగుమతులు ఇక్కడ నుంచే జరుగుతున్నాయి. పయ్యావుల వియ్యంకుడు బియ్యం ఎగుమతుల్లో నంబర్ వన్. మరి వ్యవస్థీకృత నేరాలు ఎవరు చేస్తున్నారు?. అదనంగా పండించే బియ్యాన్ని ఎగుమతి చేయడంలో తప్పులేదు. కానీ, దీన్ని ఇప్పుడు ట్విస్ట్ చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో డీలర్ల వద్ద తప్పులు జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తే దాన్ని పక్కనపెట్టాం. నేరుగా వాహనాల ద్వారా లబ్ధిదారులకు అందించాం. స్వర్ణ రకం తినగలిగే బియ్యాన్ని అందించాం. సార్టెక్స్ చేసిన మరీ ఇచ్చాం. రేషన్ బియ్యం దుర్వినియోగాన్ని అడ్డుకుంది మనమే. కానీ, మళ్లీ ఈ ప్రభుత్వంలో అన్ని పద్దతులూ మార్చారు. మళ్లీ డీలర్లకు అన్నీ అప్పగించారు. సార్టెక్స్ బియ్యాన్ని ఇవ్వడం లేదు. ప్రజలకు నాసిరకం బియ్యం సరఫరా చేస్తున్నారు. ప్రజలకు సరిగ్గా బియ్యం ఇవ్వడం లేదు. దీని వల్ల మళ్లీ రేషన్ మాఫియా వచ్చింది. ఎమ్మెల్యేలకూ కమీషన్లు వెళ్లే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో ఆర్బీకే వ్యవస్థ నీరుగారిపోయింది. రైతులకు గత్యంతరం లేని పరిస్థితులు కల్పిస్తున్నారు. మిల్లర్లకు తక్కువకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు కల్పిస్తున్నారు.చంద్రబాబు వచ్చాడు.. బాదుడే బాదుడు మొదలైంది. కరెంటు బిల్లులు చూస్తే షాక్‌లు తగులుతున్నాయి. రూ.15వేట కోట్లకుపైగా ఛార్జీలు పెంచాడు. గ్రామీణ రోడ్లపై కూడా ట్యాక్స్‌లు వేసే పరిస్థితి వచ్చింది. చంద్రబాబు సంపద సృష్టి అంటే.. బాదుడే బాదుడు. రామాయపట్నం పోర్టు దశాబ్దాల కల. దాన్ని కట్టింది వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వమే. వైయస్ఆర్‌సీపీ హాయాంలో దాదాపుగా పూర్తైంది.. షిప్‌లు కూడా వచ్చే పరిస్థితి ఉంది. ఐదేళ్లలో నాలుగు పోర్టులు కట్టడం మొదలైంది. ఇప్పుడు వాటిని శనక్కాయలకు, బెల్లాలకు అమ్మేస్తున్నాడు. మెడికల్ కాలేజీల రూపంలో, పోర్టుల రూపంలో మనం సంపద సృష్టించాం. వీటిని పద్దతి ప్రకారం అమ్మే కార్యక్రమం పెట్టాడని మండిపడ్డారు.

# గత ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థల మూలాలు కదిలిపోయాయి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

'గత ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థల మూలాలు కదిలిపోయాయి. వ్యవస్థల్లోకి నిర్లక్ష్యం, నిర్లిప్తత ఆవహించింద'ని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. పట్టాలు తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడానికే చాలా సమయం వెచ్చించాల్సి వస్తోందని వాపోయారు. శాఖాపరంగా సమీక్షలు చేస్తున్నప్పుడు గత ఐదేళ్లలో వ్యవస్థలు ఎంత దారుణంగా పని చేశాయో తెలుసుకొంటుంటే ఆశ్చర్యపోవడమే నా వంతవుతోందన్నారు. ఈ పద్ధతి పూర్తిగా మారాలని, ప్రజల బాగు కోసం, రాష్ట్ర క్షేమం కోసం పనిచేసే విధానం అందరిలో రావాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అధ్యక్షతన మొదలైంది. ఈ సదస్సులో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ప్రజల అభ్యున్నతి కోసం పాలసీలు చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంటే... దానిని అంతే సక్రమంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత కార్యనిర్వాహక వ్యవస్థగా కలెక్టర్లపైన ఉంటుంది. అప్పుడే ప్రజలకు మంచి పాలన, సుస్థిరమైన అభివృద్ధి సమపాళ్లలో అందుతుంది. గత ఐదేళ్లుగా ఈ పద్ధతి పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా సాగిన అప్పటి పాలనను కలిసికట్టుగా ఎదుర్కోవాలనే గత ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లి వారి ఆశీర్వాదం పొందాం. గత ప్రభుత్వ హయాంలో మేము ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొనే ముందుకు వెళ్లాం. అప్పటి పాలకులు చట్టాలు, నిబంధనలు పట్టించుకోలేదు.కళ్ల ముందే తప్పు జరుగుతున్నా స్పందించలేదు రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలను నియంత్రించే శక్తి ఉన్న బ్యూరోక్రసీ కూడా నిస్సహాయంగా ఉండటం చూసి బాధ కలిగించింది. ఇంతమంది బ్యూరోక్రాట్లకు అప్పట్లో జరిగిన అన్యాయాలను ఎదిరించే ధైర్యం లేకపోయింది. ఆ నిస్సహాయత నుంచే మేం రోడ్ల మీదకు వచ్చి ప్రజల తరఫున పోరాడాం. సినిమా టికెట్ల దగ్గర నుంచి ఇసుక వరకు, మద్యం అమ్మకాల దగ్గర నుంచి సహజ వనరుల దోపిడీ వరకు కళ్లముందే తప్పు జరుగుతున్నా అప్పట్లో ఎవరూ స్పందించలేదు. కష్టపడి సివిల్స్ పాసై ముస్సోరిలో ఐఏఎస్, హైదరాబాద్ లో ఐపీఎస్ శిక్షణ పొంది, పాలనలో నిష్ణాతులుగా బయటకు వచ్చే అధికారులు గత ప్రభుత్వంలో ఏం జరిగినా మౌనంగా ఉండిపోవడం చూసి ఆశ్చర్యమేసేది. సిరియా, శ్రీలంక వంటి దేశాల్లో పాలకులు విఫలమైనా కార్యనిర్వాహక వ్యవస్థ బలంగా నిలబడి పరిస్థితిని చక్కదిద్దింది. గత ప్రభుత్వ పాలకులు చేసిన ఎన్నో ఆకృత్యాలకు ప్రజలు బలయ్యారు. ఇప్పుడు కుప్పలుతెప్పలుగా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు చూస్తుంటే బాధేస్తోంది. జీతభత్యాలు లేక ఉద్యోగులు, సిబ్బంది బాధపడ్డారు. ప్రజలకు అన్ని విషయాల్లోనూ బాధలు ఎక్కువయ్యాయి. సత్యసాయి జిల్లాలో వాటర్ స్కీమ్ లో పని చేసే క్షేత్ర స్థాయి సిబ్బందికి వేతనాలు నెలల తరబడి అందలేదని నా దృష్టికి వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాం. అలాంటి సమస్యలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. వాటిని పరిష్క రించేందుకు కార్యనిర్వాహక వ్యవస్థ బలంగా పనిచేయాలి. అప్పుడే అన్ని వర్గాలకు సరైన మేలు జరుగుతుంది. ప్రజలలో ఇప్పుడు బలమైన చైతన్యం ఉంది. ఏ తప్పు జరిగినా వారు తిరగబడతారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సీరియస్ గా పని చేయాలి. నిర్లక్ష్యాన్ని వీడాలి. మూడు చెక్ పోస్టులు పెట్టినా స్మగ్లింగ్ జరుగుతోందికాకినాడ పోర్టులో ఇటీవల నేను పర్యటించినప్పుడు అక్కడ జరుగుతున్న బియ్యం స్మగ్లింగ్ పరిస్థితి చూసి షాక్ అయ్యాను. నేను పర్యటించక ముందు చాలాసార్లు గౌరవ పౌరసరఫ రాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పర్యటించి స్మగ్లింగ్ నిరోధం కోసం సూచనలు చేశారు. మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేయించారు. అయిన ప్పటికీ నేను వెళ్లి స్వయంగా పరిశీలించిన సందర్భంగా ఎన్నో అవకతవకలు, స్మగ్లింగ్ కార్యకలాపాలు యధేచ్ఛగా జరగడం చూసి వ్యవస్థలు ఎలా పనిచేస్తున్నాయో అర్థమైంది. పాలకులు చెబుతున్న విషయాలను బ్యూరోక్రాట్లు పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. అక్కడున్న కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాల్సిన బాధ్యత ఉంది. స్మగ్లింగ్ నిరోధించక పోతే...కేవలం బియ్యం స్మగ్లింగ్ కోసం మాత్రమే నేను ఆ రోజు మాట్లాడలేదు. స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలు నిరోధించలేకపోతే దేశానికి హాని కలిగించే తీవ్రవాద మూకలు, పేలుడు పదార్థాలు సులభంగా దేశంలోకి రావడానికి ఆస్కారం ఉంది. 2008లో కసబ్ లాంటి తీవ్రవాదులు ముంబై పోర్టు నుంచి దేశంలోకి వచ్చి 300 మంది ప్రాణాలు బలిగొన్నారు. కాకినాడ పోర్టు భద్రంగా లేకపోతే అలాంటివి జరగవు అని గ్యారెంటీ ఏంటి..? కేవలం అక్రమ బియ్యం నిరోధం పైనే కాకుండా రాబోయే విపత్తులను కూడా ఆలోచించా ల్సిన అవసరం ఉంది. ఏపీ సివిల్ సర్వీస్ అధికారులు నాడు – నేడు నేను చెప్పేది ఒక్కటే రాష్ట్రం కోసం, ప్రజల కోసం సమన్వయంతో పని చేయాల్సిన సమయం ఇది. మీరు మరింత జాగ్రత్తగా పని చేయాలి. గౌరవ ముఖ్యమంత్రి ఉచిత ఇసుక విధానం మీద చాలాసార్లు సమీక్షలు చేసి పలు సూచనలు చేశారు. నేను కూడా పలు శాఖలపై వాటి పని తీరుపై ప్రభుత్వ విధానాలను బ్యూరోక్రాట్లకు తెలియజే స్తున్నాను. వ్యవస్థల్లో చాలా నిర్లక్ష్యం పేరుకుపోయింది. దీన్ని పూర్తిగా తొలగించాలి. ప్రజలు మా నుంచి చాలా ఆశిస్తున్నారు. దానిని మీ సహకారం లేకుండా మేము చేరుకోలేమని భావిస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ అధికారులంటే దేశం మొత్తానికి ఒక బ్రాండ్ అంబాసిడర్ గా ఉండేవారని, ఇటీవల ఢిల్లీ పర్యటనలో కూడా కొందరు పెద్దలు చెప్పడం నాకు గుర్తు ఉంది. గత ఐదేళ్లలో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సివిల్ సర్వీస్ అధికారులు ఎలా ఉండకూడదో ఆంధ్ర అధికారులను చూపిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోండి. మీరు ప్రజలకు మంచి చేస్తే మా నుంచి పూర్తి సహకారం ఉంటుంది. మీ ఆలోచనలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేవి అయితే మేము వాటిని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మీ పర్యవేక్షణలోనే తీసుకుంటాం. ఒకప్పుడు సైబరాబాద్ ప్రాంతం రాళ్లురప్పలుగా ఉండేది. ఆ రాళ్లురప్పల్లోనే భవిష్యత్తును చూపిన గొప్ప నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. ఆయన నాయకత్వంలో, మార్గదర్శకంలో మనమంతా పనిచేయడం అదృష్టంగా భావించాలి. రాష్ట్ర భవిష్యత్తు మీద ఆయనకున్న విజన్ అద్భుతం. దానికి అనుగుణంగా మనం ముందుకు వెళ్తే రాష్ట్రం కచ్చితంగా అభివృద్ధి ఆంధ్రగా మారుతుంది. మీ చేతిలో అతి పెద్ద జిల్లా వ్యవస్థలున్నాయి. వాటిని ప్రజల కోసం, పాలసీలను వారికి అందించడం కోసం బలంగా పని చేయించే బాధ్యత మీ మీద ఉంది. దాన్ని పటిష్టంగా అమలు చేసేలా చూడండి. అంతా కలిసి వ్యవస్థలను బలోపేతం చేద్దాం. సరికొత్త ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకు సమష్టిగా ముందడుగు వేద్దాం" అన్నారు.

అక్టోబర్,




ప్రజాభూమి




# ప్రజలకు అవసరమైన వసతులన్నీ కల్పించండి

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

ప్రజలకు అవసరమైన వసతులన్నీ కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 52వ డివిజన్లోని మల్లికార్జునపేట, ఉపరవాగు సెంటర్, పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి సైడ్ కాలువలు, కమ్యూనిటీ టాయిలెట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా పై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, పైపులు ఎక్కడ లీకేజ్ ఉన్న వెంటనే మరుమతులు చేయాలని, పైప్లైన్ ద్వారా ఇంటికి వెళ్లే త్రాగునీటి సరఫరా లో నీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఆ ప్రాంతంలో ఉన్న మెట్లను మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. సైడ్ కాలువల్లో ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ ప్రతిరోజు వ్యర్థ సేకరణ కచ్చితంగా చేస్తూ అక్కడున్న ప్రజలకు కాలువల్లో వ్యర్థాలు పడేయకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి అందించాల్సిన సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అన్నారు. ఉప్పర వాగు మగవారికి వారి క్వరి సమీపంలో ప్రజలకు అవసరమైన సంపు, వాహనాలు నిలుపుదకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, అవసరమైన చోట కాలువల పైన గ్రేటింగ్ లు వేయించాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంట్ ఇంజినియర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, సానిటరీ సూపర్వైజర్ శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఎన్ సి తీరు మారకపోతే ఆందోళన తప్పదు.

## - 5% పర్సంటేజ్ ముడుపుల పేరుతో వేధింపులు, బెంబేలెత్తుతున్న కాంట్రాక్టర్లు.

## -ఏజెన్సీ ప్రాంతంలో ముందుకు సాగని అభివృద్ధి పనులు.





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్సి గా ఎస్.శ్రీనివాస్ ఉన్నంత కాలం ఈ గిరిజన ప్రాంతాల అభివృద్ధి జరిగే అవకాశం లేదని, వి.ఆర్ పురం మండల ప్రజా ప్రతినిధులు ఆరోపించారు. బుధవారం ఎంపీపీ కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో ఎంపీపీ కారం.లక్ష్మి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా విశాఖపట్నంలో గల గిరిజన సంక్షేమ శాఖ ఈ ఎన్ సి అట్టి పనులను ఎస్టిమేట్ (టెక్నికల్ సెంక్షన్) అనుమతులు ఇవ్వకపోవడం వలన అనేక ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని అన్నారు. అనుమతుల కోసం వెళ్లిన కాంట్రాక్టర్ల నుండి అధిక మొత్తంలో 5% పర్సంటేజ్ ముడుపులు డిమాండ్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని, అనుమతులు ఇవ్వకుండా అభివృద్ధి పనులను జరగనీయకుండా అడ్డు కుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఎన్ సి విషయంలో చర్యలు తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు నడిపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ప్రతినిధులు అందరినీ సమీకరించి విశాఖపట్టణం లో తన కార్యాలయం ముందు ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ పూణెం.ప్రదీప్ కుమార్, సర్పంచులు పులి.సంతోష్ కుమార్, పూణెం.సరోజిని, వెట్టి.లక్ష్మి, సవలం.మారయ్య, కారం బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతమైన దాడులు

ప్రజా భూమి ప్రతినిధి, చింతలపూడి



చింతలపూడి నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతమైన దాడి నిర్మించామని ఎక్సైజ్ సీఐ పి అశోక్ చెప్పారు. ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించగా నాగిరెడ్డిగూడెం గ్రామమునకు చెందిన దేశావతు లక్ష్మి అను మహిళ వద్ద నుండి (30) లీటర్ల నాటు సారయిను స్వాధీన పరుచుకొని, ఆ మహిళను అదుపులో తీసుకొని తనకు సంబంధించిన నాటు సారాయి తయారీకి పనికి వచ్చే భూమిలో పాతి పెట్టిన రెండు ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వ ఉంచిన సుమారు 100 లీటర్ల పరిమాణము లో ఉన్న మొత్తం (200) లీటర్ల బెల్లపు ఊటను పూర్తిగా ధ్వంసం చేసి, ఆ మహిళ పై స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి నందు కేసుకట్టినట్లు చెప్పారు. ఈ నాటు సారాయి ను పలు గ్రామాలలో విక్రయాలు జరుపుటకు సహకరించుచున్న దేశావతు నాగేశ్వరరావు అను వ్యక్తి పై స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ నందు పరారీ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే కామవరపుకోట మండలం, ఆడమిల్లి గ్రామంలో బెల్లపు ఊట/నాటు సారాయి కేసులో ముద్దాయి అయిన వేముల గంగయ్య స్వామి ను 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ కామవరపుకోట ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ నమోదు చేసినట్లు చెప్పారు. టి.నరసాపురం మండలం , వల్లంపట్ల గ్రామం లో , పాత నాటు సారాయి పరారీ కేసులో నిందితురాలైన బాలిన నాగలక్ష్మి ను ఈ రోజు అదుపు లోకి తీసుకొని , స్థానిక చింతలపూడి కోర్టులో హాజరు పరచగా ఆ మహిళ ను కోర్టు ఆదేశాలు ప్రకారము రిమాండ్ విధించినట్లు చెప్పారు.

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహారావు ,అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబును శిక్షించాలి

ప్రజాభూమి, హిందూపురంటౌన్



హైదరాబాద్ లో జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబుపై చర్యలు తీసుకుని శిక్షించాలని హిందూపురం జర్నలిస్టులు డిమాండ్ చేశారు. సినీనటుడు మోహన్ బాబు మీడియాపై దాడి చేయడాన్ని నిరసిస్తూ హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఖండిస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రెస్ క్లబ్ నుంచి వన్ టౌన్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, విచక్షణ కోల్పోయి జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి చేయడం ఏమైనా చర్యగా పేర్కొన్నారు. మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు పాల్గొన్నారు.

# ఏపీలో గడిచిన ఐదేళ్లలో 8,30,986 మంది రైతులకు శిక్షణ

## ఐదేళ్లలో 2 వేల నూతన వంగడాల ఆవిష్కరణ.

## కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రుల వెల్లడి.

## ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నలకు బదులిచిన కేంద్ర మంత్రులు.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



గత ఐదేళ్లలో 8,30,986 మంది ఏపీకి చెందిన రైతులకు శిక్షణ ఇచ్చామని, 2 వేల నూతన వంగడాలను ఆవిష్కరించామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రులు భగీరత్ చౌదరి, రామ్ నాథ్ ఠాగూర్ ప్రకటించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో బుధవారం అడిగిన ప్రశ్నలకు మంత్రులు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.

ఐదేళ్లలో దేశంలోని రైతులకు నైపుణ్యాలు మెరుగు పరచడానికి అమలు చేస్తున్న పథకాలు, రైతులు, ముఖ్యంగా మహిళలు, యువతకు శిక్షణ ఇచ్చేందుకు ఎంత మొత్తం నిధులు ఖర్చు చేశారని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రామ్ నాథ్ ఠాగూర్ బదులిస్తూ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ కేంద్ర ప్రాయోజిత పథకాన్ని వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అమలు చేస్తుందని, అత్యాధునిక సాంకేతికత పట్ల అవగాహన కల్పించడానికి ఏపీలో మొత్తం 26 జిల్లాలతో సహా దేశంలోని 28 రాష్ట్రాలు, ఐదు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 739 జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి ( ఐ సి ఏ ఆర్ ) ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి ఏడు రోజుల స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ అమలు చేస్తుందని, 2014-15లో "వ్యవసాయ యాంత్రీకరణపై ఉప మిషన్" పేరిట రూపొందించిన ప్రత్యేక పథకం ద్వారా దేశంలోని నాలుగు ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్, టెస్టింగ్, ఇన్స్టిట్యూట్స్ నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తున్నాయని, వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన అమలు చేస్తున్నట్లు మంత్రి బదులిచ్చారు. నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద వ్యవసాయం, అనుబంధ రంగాల కింద మహిళలు, యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తోందని, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద డ్రోన్ అప్లికేషన్లపై స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు శిక్షణ ఇస్తున్నామని మంత్రి సమాధానం ఇచ్చారు.

ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే నూతన వంగడాల అభివృద్ధికి పరిశోధనలు చేస్తుంటే గత ఐదేళ్లలో ప్రధాన పంటలకు సంబంధించి ఎలాంటి వంగడాలు ఉత్పత్తి చేస్తారని, పరిశోధనల నిమిత్తం మొత్తం ఎన్ని నిధులు కేటాయించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి భగీరత్ చౌదరి బదులిచ్చారు.

కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఇన్స్టిట్యూట్లతో సహా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ పరిశోధనా వ్యవస్థ నిరంతరం పరిశోధనలు చేస్తుందని, అధిక దిగుబడినిచ్చే, బయోటిక్, అబియోటిక్ మొత్తం 2000 రకాల వంగడాలను గత ఐదేళ్లలో విడుదల చేశామని వీటిలో 1840 వంగడాలు ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటాయని మంత్రి బదులిచ్చారు. సీడ్ విలేజ్ కార్యక్రమం కింద తృణధాన్యాల పంపిణీకి 50 శాతం, వాతావరణ నిరోధక పంటల రకాలతో సహా పప్పు ధాన్యాలు, నూనె గింజలు, పచ్చి రొట్ట విత్తనాలు 60 శాతం రాయితీతో రైతులకు సరఫరా చేస్తున్నామని, 2011లో ప్రారంభించిన 'నేషనల్ ఇన్నోవేషన్స్ ఇన్ క్లైమేట్ రెసిలెంట్ అగ్రికల్చర్ ఫ్లాగ్షిప్ నెట్వర్క్ ప్రాజెక్ట్, వాతావరణాన్ని తట్టుకునే వంగడాల సాంకేతిక ఆవిష్కరణలపై కూడా దృష్టి పెడుతుందని, ఈ ప్రాజెక్ట్ కింద క్లైమేట్ రెసిలెంట్ విలేజ్ అభివృద్ధి చేయడంతో పాటు లొకేషన్ స్పెసిఫిక్ క్లైమేట్ రెసిలెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో 446 గ్రామాల్లో 2,13,421 క్షేత్రాల్లో 2,35,874 హెక్టార్ల విస్తీర్ణంలో నూతన వంగడాలు ఆవిష్కరిస్తున్నామని, నేషనల్ మిషన్ ఆన్ సస్టైయినబుల్ అగ్రికల్చర్ కింద అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనిచేయాలి

## - స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఎ

ప్రజాభూమిప్రతినిధి, విజయవాడ:

ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈ నెల 13న జరిగే స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని.. అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఎ సూచించారు.

బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బాబు ఎ.. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. పకడ్బందీ ఏర్పాట్లతో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సుల పార్కింగ్, వీఐపీ వాహనాల పార్కింగ్, సెక్యూరిటీ చెక్పోస్టులు, ఎంట్రీ-ఎగ్జిట్ పాయింట్లు తదితరాల వద్ద భద్రత, వీఐపీ, పబ్లిక్తో పాటు వివిధ గ్యాలరీల వారీగా సీటింగ్, ఎగ్జిబిషన్, బ్యారికేడింగ్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు తదితరాలపై సూచనలు చేశారు. అదేవిధంగా నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రవాణా, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమానికి అన్నదాతలు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, ఎంఎస్ఎంఈల ప్రతినిధులు తదితరులు కూడా హాజరుకానున్న నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, అదనపు కార్యదర్శి (ఫైనాన్స్) జె.నివాస్, శాప్ వీసీ అండ్ ఎండీ గిరీశ పీఎస్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

# పెళ్ళింటి వారికి లేని హడావుడి పెట్టెలు మోసేవారికెందుకు

## రెడ్డి సుబ్రమణ్యం అండ్ కో పైబాల గోవిందు సెటైర్ లు

ప్రజా భూమి తుని



పెళ్ళింటి వారందరూ సరదా సంబరంలో ఉంటారు. కానీ పెట్టెలు మోసేవారి హడావుడి అంతా ఇంతా కాదయ్యా అన్నట్టుగా ఉందీ యనమల లేఖకుపెద్దార్థాలు వెతికిన వారి జోస్యాలు భాష్యాలు ఉన్నాయని శ్రీ లక్ష్మీ బాలాజీ హ్యాచరీ మేనేజింగ్ పార్టనర్ బీసీ నేత బాలగోవిందు. యనమల నీడలో రాజకీయ ఓనామాలు దిద్దిన బీసీ కార్డును అడ్డం పెట్టుకుని పదవులకు వెంపర్లాడిన రెడ్డి సుబ్రమణ్యం యనమలపై సంధి పేలాపనలకు దిగడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని బాలగోవిందు మండిపడ్డారు యనమల వ్యక్తి కాదు తెలుగు పార్టీకి మహాశక్తి అని పేర్కొన్న ఆయన పార్టీ సిద్దాంతకర్తగా తెలుగు దేశం పార్టీకి ఎదురయిన సంక్షోభాల నుంచి గట్టెక్కించిన వ్యూహకర్తని బాల గోవిందు పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో నిద్రాహారాలు మాని చంద్రబాబుకు తోడుగా నిలిచిన యనమల రాజకీయ ప్రజ్ఞాశాలీ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయం తెలిసిన వారందరి నోటి నుంచి వినబడతాయన్నారు. అయితే యూట్యూబ్ ముసుగులో చిగురేదో మొదలేదో తెలియని విశ్లేషణలు జర్నలిజానికే మాయని మచ్చగా నిలుస్తాయన్నారు. యనమలను పదవులు వాటికవే పరుగులు తీసి వచ్చాయే తప్పా ఏనాడూ పదవులను ఆశించలేదన్నారు వైకాపా పాలనలో గతి తప్పిన తుని నియోజకవర్గ ప్రజలు యనమల వెంట నడిచి యనమల దివ్యను గెలిపించారని, ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చేందుకు యనమల తనను తాను పదవులను త్యజించి తుని అని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ఉన్నారని బాలగోవిందు అన్నారు ఎస్సీ బీసీలకు రాజకీయంగా యనమల చలువ వల్లే సముచిత స్థానం లభించిందని న్యాయ వృత్తిలో ఉన్న బాలయోగిని రాజకీయాల్లోకి తీసుకొచ్చి లోక్ సభ స్పీకర్ కుర్చీ లో కూర్చోబెట్టిన దళితుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు. మెట్లసత్యనారాయణ, చిక్కాల రామచంద్రరావు, నిమ్మకాయల చినరాజప్ప ఇలాఎందరో ఉన్నత పదవులు అధిష్టించిన వెనుక యనమల కృషి,పట్టుదల జగమెరిగిన సత్యమని బాలగోవిందు అన్నారు తన తోటి వారిని ఉన్నత పదవుల్లో కూర్చో బెట్టిన యనమల నిస్వార్థ పరుడు,నిగర్వి అని ఆయన జీవిత పుటలు ఉదహరించారూ బాలగోవిందు.

# హిందూపురంలో పర్యటించిన ఫుడ్ కమిషన్ చైర్మెన్

ప్రజాభూమి, హిందూపురంటౌన్



ఫుడ్ కమిషన్ చైర్మెన్ విజయ ప్రతాప్ రెడ్డి బుధవారం పట్టణంలో పర్యటించారు. తొలుత సిపిఐ కాలనీలో ఉన్న కెజిబివి బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడి నుంచి కళాశాలలకు అనుబంధంగా ఉన్న బిసి బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా వసతి గృహాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా వృద్ధిలోకి రావాలని సూచించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మెన్ విజ య ప్రతాప్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ, గతంతో పోల్చుకుంటే పౌరసరఫరాల శాఖలో, ఐసిడిఎస్ పరిదిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో పలు మార్పులు వచ్చాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే రేషన్ దుకణాల్లో చెక్కర రూ.17, కంది పప్పు రూ.67 ఉంటే రూ.20. రూ.70 తీసుకుంటున్నట్లు లబ్దిదారులు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. చిల్లర లేక పోవడంతో ఇలా తీసుకుంటున్నారని, అయితే ఇక కార్డుకు రూ.6 చొప్పున లెక్కిస్తే దాదాపు ఒక చౌక దుకాణంకు సుమారు 500 కార్డులు ఉంటే రూ.3వేల వరకు అవినీతి జరిగే అవకాశం ఉందన్నారు. దీనిపై స్థానిక అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో పాటు ప్రజలు సైతం చౌక దుకాణాలకు వెళ్లే సమయంలో సరిపడు చిల్లర తీసుకెళ్లాలని సూచించారు. ఈయన వెంట సివిల్ సప్లైయి జిల్లా మేనేజర్ అశ్వర్ధనారాయణ నాయక్, సి ఎస్ డి టి హారతి, మండల విద్యాశాఖ అధికారి గంగప్పతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల జోలికొస్తే ఖబడ్దార్..

## జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి గేయం

## ఆయనపై కేసు నమోదుచేసి అరెస్ట్ చేయాలి

## లైసెన్స్ ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకోవాలి

## అనంతపురములో జర్నలిస్టుల నిరసన ర్యాలీ.. చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి



ప్రజాభూమి, అనంతపురము



ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబుపై అనంత జర్నలిస్టులు తీవ్ర స్థాయిలో విరుచుపడ్డారు. జర్నలిస్టులపై ఎవరు ఆడి చేసిన సహించేది లేదు ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై మోహన్ బాబు దాడి చేయడాన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. మోహన్ బాబు గాడిని నిరసిస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీయూడబ్ల్యూజే సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఆర్ అండ్ బి.గెస్ట్ హౌస్ నుండి జిల్లా ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీకి వినతి పత్రం సమర్పించారు. మోహన్ బాబు వెంటనే జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన గతంలో కూడా తన అహంకారాన్ని జర్నలిస్టులపై ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోహన్ బాబును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, యూనియన్ల నాయకులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం



ప్రజా భూమి, ద్వారకాతిరుమల

అనేక సంవత్సరాల నుండి స్వామివారి ఉత్సవాలు గ్రామస్తులు సహకారంతో ముందుకు నడిపిస్తున్నామని ఓబిలి శెట్టి గోపాలకృష్ణ మూర్తి అన్నారు .మండలంలోని గుండుగొలను కుంట గ్రామంలో ఏం చేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 19వ వార్షికోత్సవ షష్టి కళ్యాణ మహోత్సవములు వైభవముగా నిర్వహించారు. దానిలో భాగంగా ఉదయం రుచికరమైన పిండి వంటకాలు తో సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ఒబిలిశెట్టి గోపాలకృష్ణమూర్తి, చిలుకూరి ధర్మారావు, మధ్యాహ్నపు దుర్గారావు, నారాయణస్వామి, బోట్ల సాయి, అద్దంకి భరత్ కుమార్, కానుమూరు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలను సత్వరం పరిష్కరిస్తాం

### పోలవరం శాసనసభ్యులు - బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి, కొయ్యలగూడెం

రెవిన్యూ సమస్యలను సత్వరం పరిష్కారం కోసం నెల రోజులు పాటు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామంలో సచివాలయం నందు ఏర్పాటు చేసినటువంటి మీ భూమి – మీ హక్కురెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , ఆర్డీవో రమణ. ఈ కార్యక్రమంలో మీ అభివృద్ధి కోసం మీ సంక్షేమ కోసం మీ రక్షణ కోసం కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతో ల్యాండ్ టైటిల్ రద్దు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. అనంతరం ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి ,పారేపల్లి నరేష్ , పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ ,జేష్ఠ రామకృష్ణ , బీజేపీ నిర్మల కిషోర్ , మండల ఉపాధ్యక్షులు అల్లం సత్తిరాజు ,గ్రామ ప్రెసిడెంట్ రాఘవ ,బొమ్మ గంటలయ్య ,జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ మరియు రెవిన్యూ శాఖ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగావైయస్సార్సీపి..

### పోస్టర్ ను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు.



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి.. పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మండలంలోని దుద్దుకూరులోని బాలరాజు నివాసంలో బుధవారం పోస్టర్ విడుదల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తొలిదశ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రాల్లో అన్నదాతకు అండగా వైయస్ఆర్ సీపీ' అనే నినాదంతో ముందుకు వెళ్తామని తెలిపారు. వరి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని,ఇంత వరకూ రైతులకు కనీసం మద్దతుధర లభించలేదు అని, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం అని బాలరాజు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ,తెల్లం చిన్నారావు, నిమ్మలగూడెం సర్పంచ్ బన్నే బుచ్చిరాజు, జడ్పిటిసి మొడియం రామ తులసి, ఎంపీటీసీ తెల్లం రమణ,తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణ చెరలో అనాకోడేరు పంట కాలువ గట్టు...

## గట్టుపై కొబ్బరి మొక్కలు నాటుతున్న భూస్వాములు...

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు, ప్రజలు..

## చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు...

ప్రజాభూమి భీమవరం

భీమవరం నుండి అనాకోడేరు శివారు గ్రామాల వరకు త్రాగునీటిని అందించే అనా కోడేరు పంట కాలువ గట్టును కొంతమంది భూస్వాములు ఆక్రమించుకుని వారి పొలాలు ఎదురుగా కొబ్బరి మొక్కలు నాటుతున్నారు. అయితే ఇరిగేషన్ గట్టు పై కొబ్బరి మొక్కలు నాటడం వల్ల భవిష్యత్తులో గట్టు పూర్తిగా ఆక్రమణకు గురి కావడంతో పాటుగా రానున్న రోజుల్లో పంట కాలువను ప్రక్షాళన చేయడానికి కూడా ఈ ఆక్రమణలు అడ్డు వస్తాయని రైతులతో పాటు ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రక్క ఈ కాలువ వెంబడి ఉన్న రైతులంతా కూడా సదరు భూస్వామి పై, అదే మాదిరిగా ఇరిగేషన్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట కాలువ గట్టును ఆక్రమించుకుని కొబ్బరి మొక్కలు నాటుతున్నారని సదరు ఇరిగేషన్ ఏఇ ప్రసాద రాజుకు ఫిర్యాదులు చేసినా ఫలితం ఉండడం లేదని, దీని వెనుక ఉన్న ఆంతర్యమేమిటో తెలియాల్సి ఉందని అన్నారు. ప్రతి రైతు కూడా సదర భూస్వామిని ఆదర్శంగా తీసుకుని కాలువ వెంబడి ఈ గట్టుపై ఎవరి పొలాలకు ఎదురుగా వారు కొబ్బరి మొక్కలు నాటుకోవాలని ఇరిగేషన్ అధికారులు పరోక్షకంగా ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు ఈ కొబ్బరి మొక్కలను తొలగించి పంట కాలువను రక్షించాలని, సంబంధిత అధికారుల పై జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరుగుతుందని పలువురు రైతులు హెచ్చరిస్తున్నారు.



## భూములు బదిలీపై సీబీసీఐడి తో ఎంక్వైరీ చేయించాలి!

**కోట్లాది రూపాయలు చేతులు మారాయి!**

**వందలాది ఎకరాలు చేతులు మారాయి!**

**ఎమ్మార్వో ని సస్పెండ్ చేసి ప్రభుత్వం చేతులు తెలుపుకోవద్దు!**

**పుష్కరకాలం నుండి జరిగిన వాటిపై విచారణ చేపట్టాలి!**

**దళిత సంక్షేమ జాతీయ కార్యదర్శి- రాంబాబు**

ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



పుష్కరకాలం నుండి ఆన్లైన్ అయినా భూములను సి బి సి ఐ డి తో విచారణ జరిపించాలని దళిత సంక్షేమ జాతీయ కార్యదర్శి తగరం రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మండలంలో అనేకమంది రెవెన్యూ అధికారులపై సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆయన అన్నారు. జీలుగుమిల్లి లో తహసీల్దార్ అవినీతి వ్యవహారం పై అతనికి సహకరించిన కింది స్థాయి ఉద్యోగులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిలుగుమిల్లి తహాసిల్దార్ కార్యాలయంలో ఎటువంటి హక్కు పత్రాలు లేకుండా ఆన్లైన్ చేసిన వ్యవహారంలో కోట్ల రూపాయలు చేతులు మారినాయి దీనిపై సి.బి.సి.ఐ.డి తో ఎంక్వయిరీ వేసి నిజ నిజాలు నిగ్గు తేల్చాలి అని అన్నారు. అధికార పార్టీ నాయకులు వారికి అనుకూలంగా ఉండే అధికారులను గుర్తించి పూర్తి అదనపు బాధ్యతలతో(ఎఫ్ఏసి) తహసిల్దారులుగా నియమించుకొని వారి వారి భూములకు వారికి అనుకూలురైన వారి భూములకు ఎటువంటి హక్కు పత్రాలు లేకపోయినా వారి భూములను ఆన్లైన్లో నమోదు చేయించుకుంటున్నారు. ఇది పూర్తిగా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధం ఇలా అక్రమంగ వారి పనులను సక్క పెట్టుకుంటున్నారు. వన్ ఆఫ్ సెవెంటీ చట్టాలను కాపాడవలసిన ప్రజా ప్రతినిదులె ఇటువంటి పోకడలకు పాటుపడుతున్నారని అన్నారు. ఇటువంటి వారి ఒత్తిడులకు ప్రలోభాలకు లొంగి అధికారులు బలైపోతున్నారు. ఇది అధికారులు గమనించుకోవాలి, కుటుంబాలను కూడా దృష్టిలో పెట్టుకొని, ఇటువంటి పనులు చేయాలని ఆయన అన్నారు. అలాగే ఏళ్ల తరబడి అధికారులు ఒకే ప్రాంతంలో విధులు నిర్వహించటం కూడా ఇలాంటి పరిణామాలకు తావిచ్చి నట్లైతుందిఅని అన్నారు. జీలుగుమిల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఏళ్ల తరబడి ఉన్న ఉద్యోగులను వెంటనే బదిలీ చేయాలి. అలాగే ఈ అవినీతి వ్యవహారంలో కోట్లు చేతులు మారినట్లు స్పష్టం కాబట్టి ఏసీబీ ఈ డి వంటి సంస్థలతో ఎంక్వైరీ వేసి నిజ నిజాలు వెల్లడించి భాద్యులపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. అలాగే తహసిల్దార్ సస్పెన్షన్ వ్యవహారం పక్కదోవ పట్టించటానికే కొందరు కొన్ని కార్యక్రమాలు చేస్తున్నారని తగరం రాంబాబు అన్నారు. ఈ కార్య్రక్రమంలో దళిత సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు గంధం బోస్ ప్రేమ్ పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వ హామీలు,

### ప్రజాపందా ఆరోపణ

ప్రజాభూమి, వేలేరుపాడు



జూన్ జూలై నెలలో సంభవించిన వరదల్లో నష్టపోయిన గ్రామాలను ఆదుకుంటామని ఇచ్చిన ప్రభుత్వ హామీలు ప్రకటనలకే పరిమిత మై అయ్యాయని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ ఆరోపించారు. వేలేరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో, కోయ మాధవరం, మేడిపల్లి, అల్లూరి నగర్ గ్రామాలలో పార్టీ గ్రామ కమిటీల, శాఖల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న, ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ, జూలై నెలలోవచ్చిన పెదవాగు వరదలకు నష్ట పోయిన ప్రజలను, రైతులనుఅన్ని రకాలుగా ఆదుకుంటామని, చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం హామీ నెరవేరలేదని, అనేక గ్రామాలలోఏర్పడ్డ త్రాగు నీటి సమస్య పరిష్కారంకాలేదని , పెదవాగు ప్రాజెక్టు కు పడిన గండి ని, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మాణం చేయాలని కోరారు, ప్రధానకుడి , ఎడమ కాలువలు మరమ్మతులు చేయాలని, ఏండ్ల తరబడి సాగు చేస్తున్న స్థానిక, వలస గిరిజనులకు, పోడు భూముల కు పట్టా హక్కులు ఇవ్వాలనికోరుతూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, జనవరి 6వ తేదీన వందలాది మందితో కోట రామచంద్రపురం ఐటీడీఏ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అదే విధంగా జనవరి 2వ వారం లో పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, నిర్వాసితులవందల ఎకరాల భూములను, పెత్తందార్లు, పైరవీ కార్లు ఆక్రమించు కొన్న వాటినితిరిగి ఇప్పించాలని, జీలుగు మిల్లి లోజరిగే జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని, పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో, పార్టీ జిల్లా నాయకులు, సిరికొండ రామారావు , గడ్డల ముత్యాల రావు, పోలవరం డివిజన్ పార్టీ కార్యదర్శి, కట్టం ముత్యాలరావు, మేడిపల్లి సర్పంచ్, వేలేరుపాడు పార్టీ మండల కార్యదర్శి కట్టం రాంబాబు, , తుర్రం తమ్మయ్య, మండల నాయకులు కారం భాస్కర్, కొర్రి కృష్ణ,బొంజయ్య, ధర్మయ్య, రాజారావు,పోత య్య తదితరులు పాల్గొన్నారు

## 15న గుంటూరులో జరిగే మాలల మహాగర్జన జయప్రదం చేయండి...

### అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి జాలా బాలాజీ...

ప్రజాభూమి,ఏలూరు



ఎస్.సి వర్గీకరణకి వ్యతిరేకంగా ఈనెల 15న గుంటూరు నల్లపాడులో తలపెట్టిన మాలల మహాగర్జనకు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి జాలా బాలాజీ విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక నవాబ్ పేట వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాలా బాలాజీ మాట్లాడుతూ ఎస్.సి.ల ఐక్యతను దెబ్బతీయాలని కుట్రతో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణను ముందుకు తీసుకు వచ్చిందని ఆరోపించారు. దళితులు రాజ్యాధికారం చేపట్టకూడదన్న ఉద్దేశంతో వర్గీకరణ అంశాన్ని తీసుకొచ్చి ఎస్.సి ల మధ్య చిచ్చు పెట్టి విడగొడుతున్నారని విమర్శించారు. దళితులకు రాజ్యాంగ ఫలాలు అందకుండా చేయాలని కుట్ర ఇందులో దాగి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని ఉద్దేశం ఉన్న ప్రతి ఒక్కరికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. గుంటూరు జిల్లా నల్లపాడులో జరిగే మాలల ఈ మహాగర్జనకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని బాలాజీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దళిత నాయకులు గుంటూరు ప్రకాష్,చిప్పాడ మున్ని, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కలక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న శ్రీపర్రు, కోమటిలంక గ్రామస్తులు

**చేపల చెరువుల లీజు డబ్బులు ఇవ్వాలంటూ నినాదాలు**

**కొండలరావు పాలెం నుంచి ఏలూరు చేరుకున్న ఆందోళన**

**మద్దతుగా నిలిచిన రూరల్ టీడీపీ నేతలు**

ప్రజాభూమి,ఏలూరు:



కొండలరావు పాలెం నుంచి శ్రీపర్రు, కోమటిలంక గ్రామస్తులుఆందోళన ఏలూరు చేరుకుంది. అక్కడ సమాధానం చెప్పేవారు లేకపోవడంతో కనీసం ఇక్కడైనా న్యాయం జరుగుతుందనిఅక్కడ దీక్ష విరమించి స్థానిక కలక్టరేట్ వద్ద బుధవారం ఉదయం శ్రీపర్రు, కోమటిలంకగ్రామస్తులు ఆందోళన చేపట్టారు. వీరి ధర్నా కు ఏలూరు రూరల్ టీడీపీ నేతలు మద్దతుగా నిలిచారు. ఏలూరు రూరల్ మండలంలోని శ్రీపర్రు, కోమటిలంక గ్రామస్తులు గత ఐదేళ్ళ కాలంలో చేపల చెరువులకు సంబంధించిన లీజు డబ్బులు ఇవ్వాలంటూ శ్రీపర్రు గ్రామస్తులు గత కొన్ని రోజుల నుంచి పెదవేగి మండలం కొండల రావు పాలెంలోని మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఇంటి ముందు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. శ్రీపర్రు, కోమటిలంక గ్రామాలకు చెందిన తాము తవ్వుకున్న చెరువులను ఎమ్మెల్యే గా అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా తీసుకున్నచేపల చెరువుల లీజు డబ్బులు రూ. 5.5 కోట్లు ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. తమకు ఇవ్వవలసిన లీజు మొత్తాన్ని ఇది వరకే ఇచ్చేశామని మాజీ ఎమ్మెల్యే అబద్ధాలు చెబుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సైదు సత్యనారాయణ,నేతల రవి, నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కర్తవ్య బోధన, జీవన గమన మార్గదర్శి భగవద్గీత

### రాధాకృష్ణ మందిరంలో ఘనంగా గీతా జయంతి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ప్రతి వ్యక్తికి కర్తవ్య బోధన చేసి, జీవిత గమనానికి కావలసిన ఉత్తమ మార్గాన్ని బోధించేది భగవద్గీత ఒక్కటేనని నందగోకుల రాధాకృష్ణ మందిరం అర్చకుడు అనిపెద్ది రామకృష్ణ శర్మ అన్నారు. స్థానిక కొత్తపేటలోని నందగోకుల రాధాకృష్ణ మందిరంలో బుధవారం గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉదయం ఆలయంలో ఆలయ అర్చకుడు అనిపెద్ది రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ శర్మ మాట్లాడుతూ భగవద్గీతపై ఎందరో పండితులు సామాన్యులు, ఔత్సాహికులు కూడా వివిధ అర్థాలు, అంతరార్థాలు, సందేశాలు, విశేషాలు వివరించారని,కానీ భగవద్గీత సారంఅనంతమైనదని, చెప్పే వారికి వినేవారికి అర్థం చేసుకోగలిగినంత అన్నారు. కర్తవ్యహీనుని కర్తవ్యం వైపు నడిపించడమే భగవద్గీత లక్ష్యం అన్నారు. భక్తి, కర్మ, ధ్యాన, మార్గాలలో భగవంతుని దర్శించి, చేరుకునేందుకు భగవద్గీత మార్గదర్శి కాగలదని తెలిపారు. అనంతరం ఆలయంలో భక్తులు గీతా పారాయణం చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కూచిపూడి నాగమణి, నల్లూరి బబిత, ప్రగడ రామతులసి, గద్దే నాగమణి, కూచిపూడి రమాదేవి, ఇమ్మణ్ణి ధనలక్ష్మి,నల్లజర్ల లక్ష్మి, కుందుల సీత, ఇమ్మణ్ణి విజయ, గద్దె విజయలక్ష్మి, కందుకూరి నారాయణమ్మ, పాల్గొన్నారు.

## మృతి చెందిన సవరం శారద కుటుంబానికి జెకేసి ట్రస్ట్ 5 వేలు ఆర్థిక సాయం

ప్రజాభూమి, వి.ఆర్.పురం

చింతరేగుపల్లి గ్రామానికి చెందిన సవలం శారద చనిపోయినారు, ఆమె కుటుంబానికి జమాల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు బుధవారం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు అయిన కోట్ల బాలయ్య మాట్లాడుతూ చనిపోయిన శారద కు జె కె సి టి ట్రస్ట్ ద్వారా సహాయం చెయ్యడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. వారికి చేసిన సహాయంకు జామల్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలజేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్ఫరాజ్, ముత్యాల రామారావు, శంకర్, కోట్ల బాలయ్య, బాగుల మరిడి వెంకట రమణ, విష్ణు పాల్గొన్నారు.



# నీటిసంఘాల ఎన్నికలు సిద్ధం కావాలని రైతులకు ఆదేశాలు ఇచ్చిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలోమాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పార్టీ కార్యలయం నందు 14 వ తారీఖున జరిగే నీటి సంఘాలు ఎన్నికలు కూటమి అభ్యర్థులకు రైతులందరూ పూర్తీ మద్దతూ ఇచ్చి అఖండ మెజారిటీతో నేగ్గించాలని కోరారు. ఈ ఎన్నికలలో జనసేన, తెలుగుదేశం మరియు బిజెపి కలిసి పని చేస్తుందని తెలిపారు. ఈ మూడు పార్టీలలో ఎవ్వరు ఎక్కడ పోటి చేసిన కానీ కూటమికి అందరూ సపోర్ట్ గా ఉండి కలిసి కట్టుగా అభ్యర్థుల నెగ్గించుటకు కృషి చేయాలనీ అన్నారు. పిఠాపురం రైతాంగం విషయానికి వస్తే 2 ముఖ్యకారణాలు కలవని, వరదలకు పొలాలు మునిగిపోయి పంటలు పండవు, నీరు లేకుంటే ఎండిపోతాయని మన నియోజకవర్గ పరిస్టితి ఇదనీ, రెండింటి కోసం కూడా రైతులు తరుపున 23 ఏళ్ళు పోరాడడం జరిగిందని, పొలాలు ఎండిపోతే పురుషోత్తపట్నం తీసుకువస్తే జగన్ రెడ్డి ఆపివేయడం జరిగింది. రెండోది నా సీటు త్యాగం సమయంలో రైతాంగానికి ఏలేరు ఆధునీకరణ పూర్తీ చేయాలనీ, అదే విధంగా పురుషోత్తపట్నం పున:ప్రారంభించాలని కోరడం జరిగింది. ఏలేరు ఆధునీకరణ రెండవ విడత పనులు ప్రారంభించిన దానిని జగన్ రెడ్డి నిలిపివేసారు. నేను, గౌరవ పవన్ కళ్యాణ్ ఉప్పాడ సెంటర్ బహిరంగ సభలో రైతులకు మాట ఇవ్వడం జరిగింది. దయచేసి కూటమి అభ్యర్థుల నిలబడిన చోట నూటికి నూరు శాతం ఓట్లు కూడా కూటమి పార్టీలకు వేయలని రైతులను అభ్యర్ధించారు. గెలిపించాలసిన భాద్యత రైతులకు ఉందని, మీ పంటలు పండించాల్సిన భాద్యత మేము తీసుకుంటామని పిఠాపురం రైతాంగానికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నామా దొరబాబు, సోము సత్యనారాయణ, కోరుప్రోలు శ్రినువాస్, నల్లా శ్రినువాస్, కోడుగుడ్ల పెద్దకాపు, కోల రాజు, కురాకుల రాంబాబు, కందా శేషగిరి, కఠారి రాజుబాబు, వియ్యపు రమణ రాజు, సన్నీ బాబు, మేడిశెట్టి రాంబాబు, కడిమిశెట్టి విజయ భాస్కర్ రెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుని అరెస్టు చేయాలి "
## "దాడిని ఖండిస్తూ పిఠాపురంలో జర్నలిస్టులు నిరసన"

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురంలో జర్నలిస్టులు ఏక కంఠంతో విధి నిర్వహణలో ఉన్న టీవీ9 ప్రతినిధి రంజిత్ పై సినీనటుడు మంచు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తూ నల్ల బ్యాజ్ లు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు.తక్షణమే నటుడు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని అని ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పాల్గొన్నారు.

## నీలాద్రి రావు పేటలో పలువురిని పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట కు చెందిన కట్టు పద్మనాభం పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తారు. ఆయన ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించారు వారి కుటుంబాన్ని టిడిపి నాయకులు కందుల శివయ్య కుమార్తె ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆయన వెంట గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, నీలాద్రి రావు పేట టిడిపి అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి, జమ్మి, తంగేళ్ల అప్పారావు, నక్క కృష్ణ, కందుల సత్యనారాయణ, కందుల భద్రరావు, కందుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో లక్ష్మీ వస్త్రాలయం గొప్ప ప్రారంభం
### ప్రారంభించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో లక్ష్మీ వస్త్రాలయం గొప్ప ప్రారంభం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చే తం ల వీ ం ద ం గా ప్రారంభించారు. ముందుగా జ్యోతుల నవీన్ రాజస్థానీ సంప్రదాయంలో తల పాగాతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికిన షాప్ యజమాని భారత్ మాలి అనంతరం వారు మాట్లాడుతూ క్రిస్మస్ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు ప్రారంభించామని ఈ షాపు మహిళలకు మాత్రమే ప్రత్యేకమని 99 నుండి పట్టు వస్త్రాలు అందిస్తున్నామని సరికొత్త వస్త్రాలపై అతి తక్కువ డిస్కౌంట్తో మా లక్ష్మీ వస్త్రాలయంలో మహిళల వస్త్రాలని అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్విఎస్ అప్పలరాజు, కోర్పు సాయి తేజ మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, పాండ్రంగి రాంబాబు, మోతిలాల్ మాలి, వాగ రామ్ మాలి, చున్నీలాల్ మాలి నారాయణ మాలి, తదితరులు పాల్గొన్నారు.

## మయూర వాహనంపై సుబ్రహ్మణ్యేశ్వరుని గ్రామోత్సవం

ప్రజాభూమి, గొల్లప్రోలు



శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి షష్టి ఉత్సవాల్లో భాగంగా గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో బుధవారం శ్రీ స్వామివారిని అమ్మవారిని మయూర వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజ్ఞరత్న అకొండి వెంకటేశ్వర శర్మ,, ప్రభాకర శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుంపట్ల సత్యనారాయణ, పలువురు ఆలయ కమిటీ సభ్యులు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాలకు రెండంచెలలో ఎన్నికలు :కలెక్టర్ షన్మోహన్ సగిలి

ప్రజాభూమి, కాకినాడరూరల్




ఈ నెల 14 జరిగే సాగునీటి సంఘాలకు ఎన్నికలకు ఈ రోజు గజెట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సాగునీటి సంఘాలకు ఎన్నికలకు ఈ రోజు గజెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లాలోగాల 236 సాగునీటి సంఘాలు, 1992 టెరిటోరియల్ నియోజకవర్గలు,20 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు,110 మైనర్ ఇరిగేషన్ కమిటీల ఎన్నికల నిర్వహణకు ఈనెల 11వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 14వ తేదీన సాగినీటి సంఘాలు ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలు ఆయా తాహశీల్దార్, మండల అభివృద్ధి అధికారి, నీటిపారుదల శాఖ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు.వ్యవసాయం, రైతాంగమే రాష్ట్రానికి ప్రాణం అనే ఉద్దేశ్యంతో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి, చివరి ఎకరం వరకూ సాగు నీరు అందజేయాలనే లక్ష్యంతో సాగునీటి సంఘాలను పునరుద్ధరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు.ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సాగునీటి సంఘాలకు రెండు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయని, ఈ నెల 14 న సాగునీటి సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులను, డిసెంబర్ 17,2024 న డిస్ట్రిబ్యూషన్ కమిటీకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.

# చిన్నింపేట జీడిపిక్కల కార్మికులకు మద్దతు గా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, ఏఐసీసీ టీయూ రాష్ట్ర కార్యదర్శి గొడుగు సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కలు ఫ్యాక్టరీని గత 26 రోజులుగా మూసివేయడంతో కార్మికులు ఉపాధి కోల్పోయిన తమ కుటుంబాలతో అర్ధకలితో నిర్వహిస్తున్న నిరసనకు పలువురు బుధవారం మద్దతు తెలిపారు. ఈ మేరకు ఏ ఐ సి సి టి యు రాష్ట్ర కార్యదర్శి గొడుగు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు కార్మికుల వద్దకు బుధవారం చేరుకుని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తామని



గొప్పలు చెప్పుకోవడం మాని అర్ధాంతరంగా మూసివేసిన జీడిపిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరిపించి కార్మికుల ఉపాధి నిలబెట్టాలని అన్నారు. కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. ప్రభుత్వం యాజమాన్యం, కార్మికులతో వెంటనే చర్చించి తగు పరిష్కారం చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు శీలం అప్పలరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పన కోటేశ్వరరావు, పిసిసి సభ్యుడు దర్నాలకోట శ్రీను, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మొయ్యేటి సూర్యప్రకాశరావు, కార్మికులు ఏ వీరబాబు,చక్రధర్, గోవింద్, కృష్ణారావు, ధర్మాజీ, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, చంటి సత్య ఉన్నారు.

## యనమలతో సానా కృతజ్ఞతా భేటీ
### రాజ్యసభకు వెళ్తున్న సతీష్ కు రామకృష్ణుడు శుభాకాంక్షలు

ప్రజాభూమి తుని



తుని వెనకున్న వారి ఎదుగుదలకు పరితపించడమే తప్పా ఈర్ష్య ద్వేషాలు చూపని నైజం యనమల రామకృష్ణుడిది.ఆయన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమే. యనమల ప్రోత్సాహం,ప్రోదల్బంతోఎందరో కీలక నేతలుగా ఎదిగారు.సహచరులు తన స్థాయికి మించిన పదవులను అదిష్టిస్తే మురిసిపోయారు.తన స్నేహితుడు బాలయోగి చేత రాజకీయ ప్రవేశం చేయించి తొలుత జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, మంత్రి,ఎకాఎకీనా లోక్ సభ స్పీకర్ గా ఎన్నిక...ఇదంతా యనమల కనుసన్నల్లోనే జరిగింది.అదే విధంగా మెట్ల సత్యనారాయణ, చిక్కాల రామచంద్రరావు మంత్రులయినా దాని వెనుక యనమల మంత్రాంగమే నడిచింది.ఇలాయనమల దిశానిర్దేశం అండ దండలతో ఎందరినో పదవులు వరించాయనీ విశ్లేషకులు చెబుతుంటారు.అందుకే ఎవరైనా యనమల ఆశీస్సులు పొంది రాజకీయ పునాదులు పటిష్ట నేర్చుకుంటారు.తాజాగా రాజ్యసభకు తెలుగు దేశం అభ్యర్థిగా ఎంపికయిన సానా సతీష్ యనమల ఆశీస్సులు పొందారు.ఇవాళ తేట గుంటలోని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ,తోట నవీన్ లతో కలిసి వచ్చిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ యనమలను కృతజ్ఞతా పూర్వకంగా కలిసారు.తనను ఎంపిక చేసినందుకు యనమలను శాలువా కప్పి సానా సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.రాజ్యసభకువెళ్తున్న సానా సతీష్ కు యనమల శుభాకాంక్షలు తెలిపారు.

## మురారి లో శర వేగంతో అభివృద్ధి కార్యక్రమాలు

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మురారి గ్రామం లో నిర్మాణం అవుతున్న సిమెంట్ రోడ్లు, డ్రైన్లు బుధవారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపించే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని జగ్గంపేట నియోజకవర్గం లో నిరంతర ప్రజాసేవకుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత జ్యోతుల నెహ్రూ విజయం సాధించిన క్షణం నుండి నియోజవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని దానికి నిదర్శనమే ఈరోజు మురారిలోకోటి 50 లక్షలు రూపాయలతో జాతీయ రహదారి నుండి హై స్కూల్ వరకు సిమెంట్ రోడ్లు, డ్రైన్లు శరవేగంగా నిర్మాణం అవుతున్నాయని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, పరిమిబాబు, కందుల చిట్టిబాబు, ఉప సర్పంచ్ జాస్తి వసంత్, మురారి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం: జ్యోతుల నవీన్

ప్రజా భూమి గండేపల్లి.



భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని జ్యోతుల నవీన్ అన్నారు. గండేపల్లి మండలం మురారి గ్రామంలో ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాసరావు అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు సమస్యల పరిష్కార ముఖ్య ఉద్దేశమే ఈ రెవెన్యూ సదస్సు అని ఆయన అన్నారు.భూ సమస్యలను పరిష్కరించడమే రెవిన్యూ సదస్సుల ధ్యేయమని అన్నారు. ఏళ్ల తరబడి చిన్న చిన్న కారణాలతో పేద వర్గాల ప్రజలు, రైతులు భూ వివాద సమస్యలతో చితికి పోతున్నారని,ఇలాంటి వాటికి రెవెన్యూ గ్రామ సదస్సులు పరిష్కార వేదికలుగా మారుతాయన్నారు .గ్రామ సభలో రైతుల నుంచి అర్జీలను స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమానికి పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కుంచె రాజా, బొల్లం రెడ్డి రామకృష్ణ,వీరబాబు, మండల రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ బాబును ఘనంగా సత్కరించిన గోకవరం మండల టిడిపి నాయకులు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ను గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, జిల్లా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బత్తుల సత్తిబాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు అడప భరత్ బాబు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి ఉంగరాల రాము తదితరులు కొండబాబును శాలువాతో సత్కరించి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఆరాధ్య దైవం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త కొండబాబును ఘనంగా సత్కరించుకున్నామని ఆయన గతంలో అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా సేవలందించి అన్నవరం వెళ్లే భక్తులకు అనేక సేవలందించారని ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఈరోజు ఘనంగా సత్కరించమని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం సర్పంచ్ పురం శెట్టి శివాజీ, గోకవరం మండలం ప్రధాన కార్యదర్శి సాలాపు నలమహారాజు, నాగులపాటి నారాయణ కుమార్, కోట సూరిబాబు, పిల్ల అర్జున్ సారథి, మందిగా గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించిన జ్యోతుల లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన నవ దంపతులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి, తనయుడు అనీష్ నెహ్రూ. వివరాల్లోకెళ్తే జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో మాగాపు రామకృష్ణ గారి కుమార్తె కళ్యాణి వివాహ వేడుక కాజరై దంపతులకు 20 వేల రూపాయలు పెళ్ళికానుక చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ దంపతులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న 20,000 రూపాయలు పెళ్ళికానుక కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ సొంత నిధులు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20,000 వేల రూపాయల అందిస్తున్నారని ప్రతి పేదింటి ఆడపడుచు పెళ్లి సమయంలో ఈ పెళ్లి కానుక ఇస్తున్నామని పెళ్లికి తొమ్మిది రోజులు ముందు జగ్గంపేట జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆఫీసులో నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రిపాక గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## రామచంద్రపురం డివిజన్లో 61 దరఖాస్తులు! రామచంద్రపురం ఆర్డీవో అఖిల.



ప్రజాభూమి, రామచంద్రపురం.

రైతు భూ సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభల్లో రెండవ రోజు రామచంద్రపురం డివిజన్ పరిధిలో 61 దరఖాస్తులు వచ్చినట్లు రామచంద్రపురం ఆర్డీవో అఖిల పేర్కొన్నారు. ఈ మేరకు కే గంగవరం మండలం పామర్రు గ్రామం లో నిర్వహించిన గ్రామసభకు ఆర్డీవో దేవరకొండ అఖిల హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ అధికారి, రామచంద్రపురం నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి అఖిల మాట్లాడుతూ రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. భూ అక్రమణలో జాయింట్ ఆర్పిఎం సబ్ డివిజన్లు టైటిల్ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను గ్రామ సభల్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలో బుధవారం నిర్వహించిన గ్రామ సభల్లో రామచంద్రపురం మండలంలో 14 దరఖాస్తులు దరఖా,కే .గంగవరం మండలంలో 26, కపిలేశ్వరపురం మండలంలో 7, రాయవరం మండలంలో 14 మొత్తం 61 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్,మండల స్పెషల్ ఆఫీసర్ ఏ.వి.రంగారావు , తహశీల్దారు బండి ముత్యుంజయరావు , విఆర్వోలు సర్వేర్లు,రెవెన్యూ సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శీల రెవెన్యూ సదస్సులో 27 దరఖాస్తులు! డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్



ప్రజాభూమి ,రామచంద్రపురం.

రైతుల భూ సమస్యల పరిష్కార వేదికగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహింస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సుల్లో రెండవ రోజు కాజులూరు శీల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 27 దరఖాస్తులు వచ్చినట్లుగా కాజులూరు డిప్యూటీ తాసిల్దార్ ముమ్మిడి శ్రీనివాస్ పేర్కొన్నారు . రెవిన్యూ గ్రామ సభల ప్రత్యేక అధికారిణి , ఎండోమెంట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కలెక్టర్ డి.భారతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన పట్టాదారులను గుర్తించి మ్యుటేషన్ చేయించడం, భూ ఆక్రమణలు, జాయింట్ ఎల్ పి ఎం సబ్ డివిజన్లో టైటిల్ డీడ్ సమస్యలపై రైతులు నుండి దరఖాస్తులను గ్రామసభల్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. ముందుగా ముందుగా డిప్యూటీ తాసిల్దారు ముమ్మిడి శ్రీనివాస్ ,రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణతో గ్రామంలో పలుచోట్ల పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో మ్యుటేషన్స్, ఎక్టెన్సు వేరియేషన్స్, సబ్ డివిజన్లు తదితర అంశాలపై మొత్తం -27 దరఖాస్తులు వచ్చినట్లు శ్రీనివాస్ తెలియజేశారు . ఈరెవెన్యూ సదస్సులో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, విఆర్వోలు పలువురు విలేజ్ సర్వేర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో జర్నలిజంలో పనిచేయాలి - ఎమ్మెల్యే నెహ్రూ



ప్రజా భూమి జగ్గంపేట

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నియోజకవర్గ సమావేశం స్థానిక కాపు కళ్యాణ మండపంలో బుధవారం జరిగింది. నియోజవర్గ అధ్యక్షులు అడపా వెంకటరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెహ్రూ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సిఎం చంద్రబాబు నాయుడు మీడియాకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారన్నారు. జర్నలిజం కొంత మసకబారిన విషయం గ్రహించాలన్నారు. నిబద్ధతతో జర్నలిజంలో పని చేయాల్సివుందన్నారు. మసకబారిన పడకండి హితవు పలికారు. వున్నది వున్నట్టు వార్తలు వ్రాసి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికీ తీసుకురావాలన్నారు.

జర్నలిజం ప్రక్కదారి పడుతోందని, అలాంటి పరిస్థితులను చక్కదిద్దేందుకు, మంచిని రక్షించేందుకు, కాపాడేందుకు, జర్నలిస్టుల విలువలు కాపాడుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. జగ్గంపేట నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి, ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, బిజెపి జగ్గంపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ ధాట్ల కృష్ణవర్మ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మారోతి శివ గణేష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోట రాంజీ, ఆర్యవైశ్య సేవా సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఏ పి యు డబ్యు జె రాష్ట్ర కార్యదర్శి మండేలా శ్రీరామ మూర్తి, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొత్త భైరవ కృష్ణ, పాల్గొని నియోజకవర్గంలోని నాలుగు మండలాల కమిటీలను, నియోజకవర్గ కమిటీని సన్మానించారు. అలాగే అతిథులను నియోజకవర్గ కమిటీ సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోశాధికారి వెలిది వెంకటరత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడపా శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి చింతల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నన్నయలో ఉత్సాహంగా "యువ ఉత్సవ్"ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

### సాంస్కతిక కార్యక్రమాలపై యువత మరింత ఆసక్తి పెంచుకోవాలి

### వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



నేటి ఆధునిక ప్రపంచంలో యువత సెల్ ఫోన్ తోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని, దానికి భిన్నంగా సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారిస్తే ఆరోగ్య, ఆనందం కలుగుతాయని కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడతాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు అన్నారు. యువతరం సానుకూల దృక్పథంతో ఈ పోటీ ప్రపంచంలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ,నెహ్రూ యువ కేంద్ర, తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో బుధవారం నిర్వహించారు. వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి దూలం కిషోర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండడంతోపాటు వారిలోని ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని అన్నారు. స్వామి





వివేకానంద స్ఫూర్తితో యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని హితవు పలికారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ యువ ఉత్సవ్ లో భాగంగా ఇండియా ఏ2047 నాటికీ దేశం ప్రపంచానికి దిక్సూచి లా ఉండాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయన్నారు. ప్రజలలో మన దేశం విభిన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం గురించి ప్రశంసలను సృష్టించడం చేయవచ్చని తెలిపారు. భారతదేశం ఇటీవల సంవత్సరాలలో వివిధ రంగాలలో సాధించిన ముఖ్యమైన పురోగతిని ప్రదర్శించడానికి యువ ఉత్సవాలు లాంటి కార్యక్రమాలు చక్కని వేదిక అన్నారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి దూలం కిషోర్ మాట్లాడుతూ సైన్స్ మేళా ఎగ్జిబిషన్ గ్రూప్ / సోలో, పెయింటింగ్, పద్యాలు వ్రాయడం, ఫోటోగ్రాఫీ, వక్తృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలకు పోటీలు నిర్వహించామని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల నుండి విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరయ్యారని చెప్పారు. ఈ పోటీలలో విజేతలను రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఈ పోటీలలో యువతీ యువకులు అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఎగ్జిబిషన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందించారు.

## నేటి నుంచి న్యూ ఢిల్లీ కి నేరుగా విమాన సర్వీసు

### తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాయుడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమండ్రి విమానాశ్రయం నుండి ఢిల్లీ మహనగరానికి ఇండిగో ఎయిర్ బస్ ఆపరేషన్స్ మొదలు అవుతున్నాయని , కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఆధ్వర్యంలో తోలి సర్వీస్ ను గురువారం ఉదయం ప్రారంభించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి , కాకినాడ పార్లమెంట్ సభ్యులు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ , రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ముందస్తు ఏర్పాట్లను ఎయిర్పోర్ట్ అథారిటీ, జిల్లా యంత్రాంగం తో కలిసి పర్యవేక్షణ చేసినట్లు చిన్న రాముడు తెలియ చేశారు.తొలి సర్వీస్ గురువారం 12 ఉదయం 06:30 గంటలకు న్యూఢిల్లీ నుండి బయలుదేరి ఉదయం 8:45 గంటలకు రాజమండ్రి విమానాశ్రయానికి చేరుతుందని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ (రాజమండ్రి విమానాశ్రయం) ఎస్. జ్ఞానేశ్వర రావు తెలిపారు. తొలి న్యూ ఢిల్లీ కి నేరుగా విమాన సర్వీస్ ఉదయం 9 గంటలకి బయలుదేరి వెళ్లనున్నట్లు తెలిపారు. ఇకపై ప్రతి రోజూ డిసెంబర్ 13 నుంచి న్యూ ఢిల్లీ కి రాజమండ్రి నుంచి నేరుగా" 6 ఈ 364 " ఇండిగో విమాన సర్వీస్ న్యూ ఢిల్లీ నుంచి ఉదయం 7.30 గంటలకు బయలు దేరి రాజమండ్రీ కి ఉదయం 9.45 కు చేరుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు కు రాజమండ్రి నుంచి బయలుదేరి న్యూ ఢిల్లీ కి మ.1 గంటకి చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, రాజమండ్రీ ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, ఎయిర్పోర్ట్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

### కాకినాడ జిల్లాలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, రైల్వే హాల్ట్ ల కోసం వినతి

### సానుకూలంగా స్పందించిన మంత్రి అశ్విని వైష్ణవ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ జిల్లాలో పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, పలు స్టేషన్లో రైల్వే హాల్ట్ లు కోరుతూ వినతిపత్రం సమర్పించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ జిల్లా లో పలు ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ఆర్ యు బి, ఆర్ఓబి లు నిర్మించాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. దీంతోపాటు కాకినాడ జిల్లాలో పలు రైల్వే స్టేషన్లో ప్రధాన ట్రైన్స్ కు హాల్టులు కావాలని స్థానిక ప్రజల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని, వాటిని పరిగణలోకి తీసుకుని హాల్ట్ లు మంజూరు చేయాలని కోరారు. వీటిలో ముఖ్యంగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రం అన్నవరంలో వందే భరత్ ఎక్స్ ప్రెస్ కు, రత్నాచల్, జన్మభూమి ట్రైన్స్ కు పిఠాపురంలో, బొకారో, గుంటూరు-రాయగడ ట్రైన్స్ కు గొల్లప్రోలు హాల్ట్ లు కల్పించాలని కోరారు, అలాగే కాకినాడ జిల్లాలో రద్దీ ఎక్కువగా ఉండే సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్లో గౌహతి, నాగావళి, నాందేడ్ ఎక్స్ప్రెస్ ట్రైన్స్ కు హాల్ట్ కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆంధ్రప్రదేశ్ లో రైల్వేల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, కొత్త హాల్ట్ ల మంజూరు కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## పుట్లూరు, కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి చెరువులను నీటితో నింపుతాము.

### శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలం లోనిసుబ్బరాయ సాగర్ గేట్లను ఎత్తి,నీటిని విడుదల చేశామని అయితే చింతకుంట (14.7%ఎఎ%) కెనాల్ దగ్గర కల్వర్టు కూలడంతో నీరు వృధాగా పోతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి అర్ధరాత్రి అధికారులతో కల్సి హుటాహుటిన బయలుదేరి గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు.నీటి ప్రవాహాన్ని కట్టడిచేసి ఎక్కడైతే గండిపడిందో వెంటనే అక్కడ మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి అధికారులతో మాట్లాడుతూ వీలైనంత తొందరగా గండినీ బుద్చే మరమ్మత్తు పనులు చేసి పుట్లూరు చెరువు,

కోమటికుంట్ల,గరుగు చింతలపల్లి చెరువులకు నీరు చేరాలని సూచించారు. కూలిన కల్వర్టు వలన నీరు సకాలంలో చెరువులకు రావేమో అని రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు.కూటమి ప్రభుత్వం చెప్పినట్లు పుట్లూరు, కోమటికుంట్ల, గరుచింతలపల్లి చెరువులకు కచ్చితంగా నీరు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. 48 గంటల్లోపు 70 శాతం గండి పూడ్చడం పనిని పూర్తి చేపించామని మరి కొంత మిగిలి ఉన్న పనిని కూడా త్వరగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో పుట్లూరు,కోమటికుంట్ల గరుగు చింతలపల్లి, చింతకుంట,గ్రామ రైతులు పాల్గొన్నారు

## పలు సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు విన్నవించిన బిజెపి ఇంచార్జ్

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం .డిసెంబర్ 11 ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని కొలుకుల గ్రామానికి ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ గారిని మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు బుధవారం నాడు ఉదయం మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు ప్రధానంగా వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు. అలాగే ముంపు గ్రామాల రైతులకు ఆర్ ఆర్ ప్యాకేజీ నిధులను అందించాలని, రాయవరం సమీపంలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలకు కేంద్ర నిధులు విడుదల చేయించి మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం రెవెన్యూ డివిజన్ ను జిల్లాగా ప్రకటిస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో వెనకబడిన ప్రాంతమైన పశ్చిమ ప్రకాశాన్ని జిల్లాగా ప్రకటించి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శిరసనగండ్ల శ్రీనివాసులు, మార్కాపురం పట్టణ బిజెపి నాయకులు ఆంజనేయులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## కేంద్రం అందిస్తున్న పథకాలు కళా జాత బృందం చే అవగాహన డిసిసి బ్యాంక్ మేనేజర్ ఉమామహేశ్వరి




ప్రజా భూమి ఒంటిమిట్ట: కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వారి ఆధ్వర్యంలోడి సి సి, బ్యాంక్ సిద్ధవటం పరిధిలో గల ఒంటిమిట్ట పాక్స్ ఒంటిమిట్ట బస్టాండ్ సెంటర్ నందు బుధ వారం ఉమా మహేశ్వరి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ వారు బ్యాంకు నందు గల వివిధ పథకాల గురించి కళాజాత పరిస్థితుల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన మరియు బ్యాంకు డిపాజిట్ వ్యవసాయ రుణాలు పొదుపు సంఘాల రుణాలు అకౌంట్స్ డిజిటల్ లావాదేవీలు మొబైల్ బ్యాంకింగ్ రూపే కార్డు సౌకర్యం వివిధ పథకాల పైన కళాజాత బృందం వారు మాటల ద్వారా పాటల ద్వారా మ్యాజిక్స్ ద్వారా గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. కడప జిల్లా సహకార బ్యాంకు సిద్ధవటం మేనేజర్ . పి ఎ సి ఎస్, సీఈఓ బ్యాంకు సిబ్బంది శ్రీ ఉమామహేశ్వరి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భగవద్గీత ప్రవచకులు ముకుందరెడ్డి కి సన్మానం డాక్టర్ పసుపులేటి శంకర్



ప్రజా భూమి ఒంటిమిట్ట: నందలూరు అరవపల్లి లోని శ్రీ భగవద్గీత కృష్ణ మందిర మందు భగవద్గీత ప్రవచకులు శ్రీ అచోలి ముకుందరెడ్డి ని ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ బుధవారం నాడు ఘనంగా సన్మానించారు. శ్రీకృష్ణ గీతమందిరములో ఈ నెల 4 వ తేదీ నుంచి భగవద్గీత లోని 6 వ అధ్యాయము గురించి ముకుందరెడ్డి ప్రవచనము చేశారు. చివరి రోజు ప్రవచన అనంతరం మందిర నిర్వాహకులు రిటైర్డ్ తహసీల్దార్ నాయనపల్లి జయన్న గెలివి నాగారత్నం శెట్టి విశ్రాంత భారత పురా వస్తు శాఖ ఉద్యోగి రామాంజనేయులు విశ్రాంతి మండల అభివృద్ధి అధికారి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు. ప్రవచన అనంతరము భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మెగా లే అవుట్ లో పక్కా గృహాలు



ప్రజాభూమి, పులివెందుల
ఆసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా జగనన్న మెగా లేఅవుట్ లో అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాలు నిలిచాయని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ అధికార ప్రతినిధి తులసి రెడ్డి, పులివెందుల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, వినయ్ కుమార్, శంకర్ రెడ్డి, వినోద్‌లు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పక్కా గృహాలను వారు పరిశీలించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పక్కా గృహాలలో మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయన్నారు. పక్కా గృహాల నిర్లక్ష్యం చేయడం వల్లే ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా నిలుస్తున్నాయన్నారు. ఈ పక్కా గృహాలు మూడు నెలల్లోపు పూర్తి చేసి లబ్ధిదారులకు పంచకపోతే ఆందోళనలు చేసి ప్రభుత్వం మెడలు వంచి పక్కాగృహాలను పూర్తి చేయించే కార్యాచ రణ చేపడతామన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో ఉన్న ఎస్ సి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో జిల్లా రామ మోహన్ రావు,వసంతలక్ష్మి ల కుమార్తె రెడ్డి సుప్రజ,సాయి ఉమేష్ కుమార్ ల వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంధుల ఆశ్రమంలో అన్నదానం



ప్రజాభూమి పులివెందుల టౌన్
పులివెందుల పట్టణంలోని కచేరీ రోడ్ శ్రీ వీర అంధుల ఆశ్రమంలో కీర్తి శేశులు మంజుల ప్రమీల రెండవ వర్ధంతి సందర్భంగా భర్త కుళ్లాయప్ప, పెద్ద కుమారుడు నాగమునీంద్ర, పెద్ద కోడలు సుష్మ,చిన్న కుమారుడు కులశేఖర కుటుంబ సభ్యుల చేతుల మీదగా బుధవారం అందులో ఆశ్రమంలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమీల వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు అనిమేల రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాలి



ప్రజాభూమి, వేంపల్లె
విద్యార్థుల్లో నైతిక విలువలతో పాటు ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి. యోగాంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో భగవద్గీత పారాయణం భక్తి భావంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టిగా గీత శ్లోకాలను పారాయణం చేసి ఆధ్యాత్మిక శ్రద్ధను చాటి చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో అవసరం అని ఆయన తెలియజేశారు. అనంతరం భగవద్గీత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రేపు జరిగే ధర్నాను విజయవంతం చేయండి

### పోస్టర్లు విడుదల చేసిన ఇంచార్జ్, చైర్మన్ లు

ప్రజాభూమి, పులివెందుల
అన్నదాతకు అండగా వైయస్సార్ సిపి, దగా చేస్తున్న కూటమి సర్కార్ పై నిరసన గళం పోస్టర్ల ను మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు బుధవారం వైఎస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగ ణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన అన్ని జిల్లా లలో కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులతో ర్యాలీగా వెళ్లి విజ్ఞాపన పత్రం అందజేయాలి అనే కార్యక్రమా న్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయం నిరసిస్తూ తక్షణమే రైతులకు పెట్టుబడి సాయం ఏడాదికి 20 వేల రూపాయలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని, ధాన్యానికి కనీసం మద్దతు ధర ఇవ్వాలని, దళారీ వ్యవస్థను తొలగించి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తేమ లెక్కలతో



రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, ఉచిత పంటల బీమాను పునరుద్ధించాలని, రైతులపై అదనపు భారం మోపే చర్యలను కూటం ప్రభుత్వం మానుకోవాలని వైకాపా పార్టీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, రైతులు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ఖాదర్బాషా, జెసిఎస్ ఇంచార్జ చంద్రమౌళి, నూరుల్లా, సంపత్, పూజారి నవీన్, శ్రీరాములు, భాస్కర్ రెడ్డి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, పాల్గొన్నారు.

## పంటలకు మంచి ధర లభించెందుకే ఈ-నామ్ వ్యవస్థ

ప్రజాభూమి పులివెందుల టౌన్
రైతులు పండించిన పంట దిగుబడులకు మంచి ధర లభించెందుకే ఈ- నామ్ వ్యవస్థ ఉపయోగపడుతుందని ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు సి.రామాంజ నేయులు తెలిపారు. బుధవారం పులివెందుల లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో చీనీ కాయల క్రయ, విక్రయాలలో ఈ- నామ్ వ్యవస్థ అమలు చేసేందుకు రైతులు, వ్యాపారులు, రైతు ఉత్పత్తి సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ- నామ్ వ్యవస్థలో రైతులు, వ్యాపారులు ఆన్ లైన్ వివరాలు నమోదు చేసుకుని ఉంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న మార్కెట్లలోని ధరలు చూసుకునే వీలు ఉంటుందని తెలిపారు. ఈ వ్యవస్థ వలన సమయం ఆదా అవడం తో పాటు రైతుల పంట



దిగుబడులకు త్వరిత గతిన డబ్బులు చెల్లించే వీలు ఉంటుందని వివరించారు. ఇందులో ఎటువంటి మోసాలకు అవకాశం ఉండదని తెలిపారు. యార్డ్ కు అధిక సంఖ్యలో రైతులు చీనీకాయలు తీసుకువచ్చినపుడు ప్రస్తుతము నిర్వహిస్తున్న బహిరంగ వేలము వలన సమయము వృథా అవడం తో పాటు అటు రైతులు, వ్యాపారులు, సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతు న్నారని, ఈ సమస్యలను ఈ-నామ్ వ్యవస్థలో అధిగమించవచ్చునని తెలిపారు. పులివెందుల లోని చీనీకాయల మార్కెట్ లో కూడా ఈ-నామ్ వ్యవస్థ నిర్వహించేందుకు ఉన్నతాదికారులు చర్యలు తీసుకుంటు న్నారనీ తెలిపారు. రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రాంతీయ ఉప మార్కెటింగ్ సంచాలకులు బి.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పంట దిగుబడుల క్రయ, విక్రయాలకు ఈ- నామ్ వ్యవస్థ ఎంతగానో లాభదాయకంగా ఉంటుందని వివరించారు. రైతుల పంట దిగుబడులకు ఆన్ లైన్ ద్వారా ఖచ్చితంగా డబ్బులు జమ అవుతాయని తెలిపారు. జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి ఆజాద్ వలి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి కార్యదర్శి వి. శ్రీధర్ రెడ్డి, పర్యవేక్షకులు రామ కృష్ణ,సహాయ మార్కెట్ పర్యవేక్షకులు అరుణ్ కుమార్, లావణ్య, రైతులు పాల్గొన్నారు.

## రైతులు మందుల డీలర్ దగ్గర నగదు బిల్లు తీసుకొని భద్ర పరచు కోవాలి

### - వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి

ప్రజాభూమి ముద్దనూరు
క్రిమిసంహారిక మందుల అమ్మకం దుకాణ యజమానులు రైతులకు తప్పనిసరిగా కొన్న వాటికి బిల్లులు ఇవ్వాలని, వాటిని రైతులు భద్రపరుచుకోవాలని వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో పూల వరదయ్య పూల వరదయ్య వేసిన శనగ పంటను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలములో వేరు కుళ్లు తెగులు అధికంగా సోకింది అని అలాగే పచ్చ పురుగు అధికంగా ఉంది అని తెలిపారు. రైతు గతంలో వాడిన పురుగు మందులు పరిశీలించి తదుపరి పురుగు ఉధృతి నివారణకు తగు సలహాలు అందించారు.వేరు కుళ్లు నివారణకు గాను టేబుకొనజోల్ 1 యమ్.యల్ అలాగే ఒక లీటరు నీటిలో కలిపి నోవాల్యురాను ంఇండాక్స్ కర్బ్ కలిపి పిచికారీ చేయాలి అని తెలిపారు.అలాగే 19.19.19 ఒక. లీటరు నీటికి10 గ్రాములు కలిపి పిచికారీ



చేయాలి అని తెలిపారు. రైతు లు అవసరం మేరకే పురుగు మందులు వాడుకోవాలి అని సూచించారు. ఇష్టాను సారంగా మందులు వాడరాదు అని తెలిపారు. డీలర్ల దగ్గర మందులు కొన్న వాటికి తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మహేష్,యస్.వేణు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేదు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు రాలు ఎన్ డి విజయ జ్యోతి

ప్రజా భూమి ,కడప సిటీ:
స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో బుధవారం నాడు ఏ ర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో డి సి సి ఏ అధ్యక్షురా లు ఎన్ డి విజయ జ్యోతి మా ట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు,బాలిక లకు కనీస భద్రత లేదని, వారి పై అత్యాచారాలు పెచ్చరిల్లుతున్న ప్రభుత్వం కనీ స స్పందన లేకుండా ఉదాసీ నంగా వ్యవహరిస్తుందని అన్న రు.తిరుపతి జిల్లాలో ఒక 3సం వత్సరాల చిన్నారి తనకు బం ధువులైన ఒక వ్యక్తి చేతిలో లైంగిక దాడికి గురై,హత్యకు గురై న ఘోరం రాష్ట్ర ప్రజలందరిని కలచివేస్తోంది.చిన్నారిని సజీవంగా తగలబెట్టినట్లు తెలియడ %శీ%తో రాష్ట్రంలోని మహిళల భ ద్రత ప్రశ్నార్థకంగా మారింది.ఇ టీవలి కాలంలో రాష్ట్రంలోని మహిళలపై దాడులు పెరుగు తున్నాయి.నంద్యాల జిల్లా న ందికొట్కూరులో 17ఏళ్ల లహ హరి లైంగిక దాడికి గురైన ఘ టన,వైఎస్ఆర్ జిల్లా వేముల లో ఓ మహిళపై అత్యాయ త్నం ఘటనలు,తదితర వదం తాలు మహిళల భద్రతకు సం బంధించి ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయి.రా ష్ట్రంలో మహిళలపై జరుగుతు న్న అఘాయిత్యాల నుంచి రక్షించడంలో ప్రభుత్వం, హోం మ త్రి పూర్తిగా విఫలమయ్యారని



ధ్వజమెత్తారు.రాజకీయ విమ ర్శలు చేయడం తప్ప మహిళ ల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు అన్నారు. నిందితులపై చర్యలు తీసుకోక పోవడం వల్ల దుండగులు, ఉ న్మాదులు రెచ్చి పోతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళ లపై నిత్యం 50 నుంచి 60 ఆ కృత్యాలు జరుగుతున్నాయి అన్నారు. హోం మంత్రి అనిత పూర్తిగా రాజకీయ ప్రసంగాలకే పరిమితం అవుతున్నారు త ప్ప మహిళల రక్షణ కోసం ఎ టువంటి చర్యలు తీసుకోవట్లే దుఅనిమండిపడ్డారు.మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించేందుకు రాష్ట్ర హో ం మంత్రి తక్షణ చర్యలు తీసు కోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని హెచ్చరిస్తూ, ప్రజాస్వామ్య విపక్షాలుగా కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని ఎన్ డి విజయ జ్యోతి తెలియ పరిచారు.

## జమిలీ ఎన్నికల నిర్ణయం పిచ్చి తుగ్లక్ నిర్ణయం: సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం

### జగనన్న కాలనీలోని ఇళ్లను తొందరగా పూర్తి చేయాలి

### తులసి రెడ్డి,ధృవకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల
జమిలీ ఎన్నికల నిర్ణయం పిచ్చి తుగ్లక్ నిర్ణయమ ని,సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం అని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.బుధవారం పులివెందులలో కాంగ్రెస్ కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లా డుతూ జమిలీ ఎన్నికలు దేశానికి అనవసరమని, ఆచరణ సాధ్యం కాదని వారన్నారు. మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో ఎన్నికల ఖర్చు 0.01 శాతం మాత్రమే.జమిలి ఎన్నికల ద్వారా ఎన్నికల ఖర్చు తగ్గుతుంది అనడం సాకు మాత్రమే అన్నా రు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అభివృద్ధికి అడ్డు వస్తోంది అనడం లో వాస్తవం లేదన్నారు. ఎన్నికల సమయం లో అప్పటికే అమలులో ఉన్న పథకాలకు ఇబ్బంది లేదు.ఎన్నికల కమీషన్ అనుమతి ఇస్తే కొత్త పథకాలు కూడా అమలు చేయవచ్చన్నారు.జమిలీ ఎన్నికలవలన అవినీతి విశృంకలమవుతుంది, నియంతృత్వాణికి దారి తీస్తాయి అన్నారు.అభివృద్ధి చెందిన అమెరికా దేశంలో జమిలీ ఎన్నికలు లేవన్నారు. భిన్నత్వం లో ఏకత్వం మన దేశ విశిష్టత అందుకు జమిలి ఎన్నికలు విరుద్ధం అన్నారు.జమిలీ ఎన్నికలు జరపాలి అంటే రాజ్యాంగ సవరణలు అవసరం, ఇందుకు లోక్ సభలో,రాజ్య సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ వుండాలి అన్నారు.మోడీ ప్రభుత్వానికి అంత మెజారిటీ లేదు అన్నారు.జమిలీఎన్నికలఆలోచనను కాంగ్రెస్ పార్టీ వ్యతి రేకిస్తుంది అన్నారు.మోడీ ప్రభుత్వం ఈ ఆలోచన ను విరమించుకోవాలని





తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**జగనన్న కాలనీ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.**

పులివెందుల మెగా ఇల్ల లే అవుట్ ను కాంగ్రెస్ నాయకులు బుధవారం పరిశీలించారు.జగన్ మోహన్ రెడ్డి పాలనలో పేదల ఇళ్ల నిర్మాణం నత్త నడకన సాగితే చంద్ర బాబు పాలనలో పడకేసింది అని వారుఎద్దేవా చేశారు. పులివెందుల మెగా ఇళ్ల లే అవుట్ లో 6,078 ఇళ్లకు గాను కేవలం 27 ఇల్లు మాత్రమే పూర్తి అయ్యాయని,వాటిలో కూడా లబ్దిదారులు ఒక్కరూ కూడా చేరలేదని అన్నారు. కానీ రు 121 కోట్లకుగాను రు 57 కోట్లు ఇప్పటి వరకు ఖర్చు చేయడం జరిగింది అని వారు అన్నారు.3నెలల లోపల చంద్ర బాబు ప్రభుత్వం మొత్తంఇల్లునిర్మించి,మౌలిక సదుపాయాలు కల్పించి,అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పులివెందుల మండల అద్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి,లింగాల అద్యక్షులు శంకర్ రెడ్డి, తొండూరు అధ్యక్షులు వినోద్ కుమార్ రెడ్డి,పులివెందుల నియోజకవర్గ నాయకులు జయచంద్రారెడ్డి,తూపల్లి రాజారెడ్డి, గౌస్,అవినాష్, సాయి,అమర్,నాగరాజు లు పాల్గొన్నారు.



## రైల్వే ట్రాక్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాభూమి ముద్దనూరు
కడప రైల్వే ప్లాట్ ఫారం3 సమీపంలో బుధవారంసాయంత్రము గుర్తుతెలియల మహిళ మృతి చెందింది. ఈమె వయస్సు సుమారు 60 సం:లు కడప రైల్వే ప్లాట్ ఫారం నెంబరు 3 పడమర వైపు తల పగిలిన రక్త గాయము తో చనిపోయి ఉన్నదని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఈమె ఆనవాళ్లు గమనిస్తేమృతురాలు, కుడి చేయి ప్యాక్చర్ అయిన కట్టు కట్టబడి వున్నది. మృతురాలు పసుపు చీర దానిపై ఎరుపు, ఆకుపచ్చ పూల డిజైన్, ఎరుపు రంగు జాకెట్ ఎడమ చేతిపై పచ్చ బొట్టు, మెడలో డిస్కో పూసల దండ, ఎడమ ముక్కు ముక్కురాయి, కాళ్ళకు వెండి మెట్టలు కలిగి సోలాపూర్ బెడ్ షీట్ కప్పుకొని ఉన్నది.మృతురాలు ఎవరైనా గుర్తించిన ఎడల కడప రైల్వే S.I సెల్ ఫోన్ నెం.9440900811 కు ఫోన్ చేసి తెలియ చేయాలని ఆయన తెలిపారు.

## గంగమ్మ దేవాలయానికి భూమి పూజ

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని తిమ్మ గాని పల్లి ఎస్సీ కాలనీలో గంగమ్మ దేవాలయ పునర్ని ర్మాణానికి హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, హిందూపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తి సహాయకులు బాలాజీ, లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్లు బుధవారం భూమి పూజ చేశారు. దాదాపు 200 సంవత్సరాల చరిత్ర కలిగిన గంగమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. దీనికి తోడు ఆలయము కూడా చిన్నదిగా ఉండడంతో గ్రామస్తుల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని పునర్నిర్మించాలని నిశ్చయించారు. దీంతో బుధవారం గంగమ్మ దేవి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గం లో ధార్మిక కార్యక్రమాలకు, ఆలయాల నిర్మాణాలకు శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆర్థిక సహకారం అందజేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే తిమ్మ గాని పల్లి గంగమ్మ ఆలయానికి కూడా శాసనసభ్యులు సహకారం అందిస్తారని పేర్కొన్నారు. టిడిపి కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, తన సొంత పంచాయతీ కొండూరు పరిధిలోని తిమ్మగానిపల్లిలో నిర్మిస్తున్న గంగమ్మ దేవి ఆలయానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధార్థ, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు రామాంజినమ్మ, వెంకటేష్, శివప్ప, శ్రీరామప్ప, నాగరాజు, అశ్వర్థ, నరసప్ప, మల్లి, శివ, ఆదినారాయణ, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీ నరసప్ప, నరసప్ప, వెంకటరమణప్ప, కొండప్ప, కదిరప్ప లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో మోహన్ బాబు పై ఫిర్యాదు

ప్రజాభూమి, ముదిగుబ్బ



మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే సభ్యులు బుధవారం ముదిగుబ్బ సిఐ శివరాముడికి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ధర్మవరం డివిజన్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ మంగళవారం రాత్రి హైదరాబాదులో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిపై మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వారి ఎదుగుదలకు మీడియాను వాడుకొని నేడు వారి కుటుంబ సభ్యులపై ఉన్న కోపాన్ని మీడియా ప్రతినిధుల మీద చూపడంపట్ల తీవ్ర నిరసన వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో ముదిగుబ్బ వర్కింగ్ జర్నలిస్టులు పిన్ని జయప్రకాష్, మహమ్మద్ అలీ, కుతుబుద్దీన్, రఘు, సూర్యనారాయణ, సిద్దయ్య, రాజేష్, దొడ్డప్ప, నరేష్, గోపాల్, మల్లికార్జున లు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించకపోతే కఠిన చర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం లో ఏజెన్సీ నిర్వాహకులు విద్యార్థులకు శుచి, రుచికరమైన ఆహార పదార్థాలను అందజేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సంబంధిత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగప్ప మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలన్నారు. భోజన పథకం పట్ల ఏజెన్సీ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పనిసరిగా నిర్దేశించిన మెనూ పాటించి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుని అరెస్టు చేయాలి.

ప్రజా భూమి, లేపాక్షి:



హైదరాబాదులోని జల్లిపల్లి ప్రాంతంలో మంగళవారం వార్తా సేకరణకు వెళ్లిన జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ మండల కేంద్రమైన లేపాక్షి లొ ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. సమస్య ఉత్పన్నమైంది కాబట్టి జర్నలిస్టులు మోహన్ బాబు ఇంటి ప్రాంతానికి వెళ్లడం జరిగింది. ఆ సమయంలో వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులపై భౌతిక దాడికి దిగిన సినీనటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ లేపాక్షి పోలీస్ స్టేషన్లో ఏపీయూడబ్ల్యూజే సంఘం మండల అధ్యక్షులు శశాంక్, కార్యదర్శి సందీప్ కుమార్, సహాయ కార్యదర్శి ప్రకాష్ తదితరులు ఎస్సై నరేంద్రకు ఫిర్యాదు చేశారు. ఇకపై జర్నలిస్టులపై దాడి చేసేందుకు కూడా భయపడే విధంగా సినీ నటుడు మోహన్ బాబుకు కఠిన శిక్షలు విధించాలని వారు పేర్కొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరించుకోండి
## -తహసిల్దార్ విజయకుమారి

ప్రజాభూమి, రాప్తాడు :



రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను రైతులు ప్రజలు పరిష్కరించుకోవాలని తాసిల్దార్ విజయకుమారి రైతులకు, ప్రజలకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా భూ సమస్యలపై ప్రజల వద్ద నుండి వినతులను తీసుకున్నారు అనంతరం తాసిల్దార్ విజయకుమారి మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో గ్రామంలో 52 అర్జీలు వచ్చాయని పట్టాదారు పాస్ పుస్తకాలకు ఇంటి స్థలాలకి, సర్వే కొలతలకు గ్రామంలో అర్జీలు వచ్చాయని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్ ,సబరిజిస్టర్ ఇస్మాయిల్, తెదేపా నాయకులు గుజ్జల నారాయణ స్వామి, శివ , రాజశేఖర్ , నరసింహులు , రాజా ,రాము వీఆర్వో రవి కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు

# కరువు భత్యం, మధ్యంతర భృతిని ప్రకటించాలి

### -ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి
### -12వ పిఆర్సీ అమలు చేయాలి: ఎస్.టి.యూ సంఘం డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డిఏలు, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే నూతన సంవత్సర కానుకగా ప్రకటించాలని ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్ లో ఉన్న డి ఏ లను, ఐఆర్ ను ప్రకటించాలని, అలాగే గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్ సి కమిషనర్ రాజీనామా చేసినందున వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి, నిర్ణీత కాలపరిమితి లోపు నివేదిక తెప్పించుకుని, వీలైనంత త్వరగా 12వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల సూచికకు అనుగుణంగా డి ఎ లను, పి ఆర్ సి ని ప్రకటించి ఉద్యోగులకు ఉపశమనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఇప్పటికే ఒకటిన్నర సంవత్సరం ఆలస్యమైందని,ఈ విధంగా ప్రతి పిఆర్సి అమలు ఆలస్యమౌతున్నందున ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆంధ్రన వ్యక్తం చేశారు. దసరా, దీపావళి కానుకగా డి ఎ, పి అర్ సి ప్రకటన ఉంటుందని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. వెంటనే నూతన సంవత్సర కానుకగా 30% మధ్యంతర భృతిని, పెండింగ్ డిఎ లను ప్రకటించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలన్నారు. 11వ పీఆర్సీ అమలు సందర్భంలో జరిగిన నష్టాన్ని, లోపాలను ఈ పీఆర్సీ లో సరిదిద్ది న్యాయం చేస్తారని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదురుచూస్తున్నారని తెలిపారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సబ్జెక్ట్ టీచర్ల కొరత అధికంగా ఉందని, వెంటనే సబ్జెక్ట్ టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆగిన మున్సిపాలిటీ పదోన్నతుల ప్రక్రియ రీ షెడ్యూల్ విడుదల చేసి పదోన్నతులకు చేపట్టాలని కోరారు . 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,117 జీవోను రద్దు చేయాలని, సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాల స్థాయిలో వివిధ రకాల యాప్ లోను రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని, పని సర్దుబాటు ప్రక్రియలోని అసంబద్ధాలను తొలగించాలని,1998, 2008 డిఎస్సి ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవీ విరమణ వయసు పెంచి రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం చేపట్టాలని, కేజీబీవీ టీచర్లకు ఎంటిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు షమీవుల్లా, ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఆర్థిక కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

## 40 లక్షల వ్యయంతో ఎం జె పి గురుకుల పాఠశాలకు మరమ్మతులు.

### సొంత నిధులు వెచ్చించిన ఎమ్మెల్యే బాలకృష్ణ.
### పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి.

ప్రజా భూమి, లేపాక్షి





మండల కేంద్రమైన లేపాక్షికి సమీపంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పలు భవనాలు మరుగుదొడ్ల బ్లాక్ లకు సంబంధించిన మరమ్మతులకు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సొంత నిధులను వెచ్చించారు. దాదాపు పనులన్నీ పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, హిందూపురం నియోజకవర్గం టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వ్యక్తిగత సహాయకులు బాలాజీ, టిడిపి మండల కన్వీనర్ జయప్ప తదితరులు బుధవారం పనులను పరిశీలించారు. నాలుగు టాయిలెట్ బ్లాక్లలో గదుల పై భాగాన్ని తొలగించి నూతనంగా నిర్మించారు. అదేవిధంగా బేసిన్లు, వాకిళ్ళు, ఫ్లోరింగ్ బండలు, వాటికి రంగులను వేయించడం జరిగింది. విద్యార్థుల నివాస గృహంలోని మంచాలకు రంగులు వేయించడంతోపాటు కిటికీలకు దోమతెరలు వేయించారు. అదేవిధంగా వేడి నీటి కోసం సోలార్ పంపులను బిగించారు. సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరచడంతో పాటు వాటికి మరమ్మతులు చేయించారు. ఈ పనులకు దాదాపు 40 లక్షల రూపాయలు వ్యయమైనట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందించే విధంగా ఎమ్మెల్యే బాలకృష్ణతో చర్చిస్తానని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సుందర్రాజు శ్రీనివాసరావు దృష్టికి మరికొన్ని సమస్యలను తీసుకువచ్చారు. ప్రస్తుతం డార్మెంటరీ ముందు భాగంలో గుంతల మయంగా ఉందని ఆ గుంతలకు మట్టిని తోలే విధంగా తమను సహకరించాలని కోరారు. అదేవిధంగా డైనింగ్ హాల్ వర్షాకాలంలో కారుతోందని వెంటనే డార్మెంటరీ పై భాగానికి అవసరమైన మరమ్మతులు చేసే విధంగా సహకరించాలని కోరారు. వెంటనే నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ విషయాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు బాలాజీ, టిడిపి నాయకులు ఆనంద్ కుమార్, రామాంజి నమ్మ, సిటీ ఆంజనేయులు, సర్పంచ్ సిద్ధార్థ, డిష్ మంజు, నరసింహామూర్తి, ఉపాధ్యాయులు జయసింహ నాయుడు, కార్యాలయ నిర్వాహకులు ముస్తఫా లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## తిమ్మగానపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభం

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని తిమ్మగానపల్లి ఎస్సీ, బీసీ కాలనీలను అనుసంధానం చేస్తూ నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వ్యక్తిగత సహాయకులు బాలాజీ,మండల టిడిపి కన్వీనర్ జయప్ప తదితరులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ప్రతి గ్రామంలోనూ అవసరమైన చోట సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం లేపాక్షి మండల పరిధిలోని ప్రతి గ్రామంలో కూడా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. చెప్పింది చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు వెన్నుతో పెట్టిన విద్య అని పేర్కొన్నారు. తిమ్మగానిపల్లిలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ఈ సందర్భంగా వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, మాజీ జెడ్పిటిసి రామాంజనమ్మ, కొండూరు సర్పంచ్ సిద్ధార్థ, టిడిపి నాయకులు వెంకటేష్, శివప్ప, శ్రీరామప్ప ,అశ్వర్థ లతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధానంలో అన్నదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పాండురంగ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి సన్నిధానంలో మాలదారుల సౌకర్యార్థం బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని దానాల కన్నా అన్నదానం అత్యంత శ్రేష్టమైనదని, అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అయ్యప్ప మందిర్ ట్రస్ట్ కార్యదర్శి మేడం వరప్రసాద్ తెలిపారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో గత 19 సంవత్సరాలుగా మాలధరించిన అయ్యప్ప భక్తులకు దాతల సహకారంతో మండల కాలం 41 రోజుల పాటు రాత్రి వేళల్లో అల్పాహార వినియోగం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు ఆయన తెలిపారు.
ప్రతి నిత్యం దాదాపు 450 నుండి 500 మంది అయ్యప్ప మాల ధరించిన భక్తులకు ఇతర దేవతల మాలధారులకు సాయంత్రం భజన, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద అల్పాహార వినియోగం జరుగుతుందన్నారు. మాలధారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ప్లేట్ల వెంకటేష్, ఎం.బి. బాలచంద్ర, కట్ట రమేష్, ఎన్.బి.కె రమేష్, బి. జి.తిరుమలేష్, ముగుద విజయ్ కుమార్, పానీపురి శంకర్, డ్రమ్స్ రాజు, అజంతా రఘు, అనిల్, నిమ్మకాయల రాము, గోరంట్ల మంజునాథ్, నందిని విశ్వనాథ్, ఏకదంత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ భూములను పరిశీలించిన సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య.

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని అగ్రిగోల్డ్ భూములను సిపిఐ మండల కార్యదర్శి %ణ%,పెద్దయ్య ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ పుట్లూరు మండలంలోని కడవకల్లు, చెర్లోపల్లి గ్రామాల మధ్య అగ్రిగోల్డ్ సంస్థ ప్రజల సొమ్ముతో దాదాపు 217ఎకరాల భూమిని కొని చుట్టూ కంచ వేసి ఆ భూమిలో దాదాపు 20 బోర్ బావులు ,ట్రాక్టర్లు, బిల్డింగులు,కట్టించారని ఇవన్నీ సి బి సి ఐ డి కోర్టులో ఉన్నందున ఈ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని తెలిసి ఇక్కడికి రావడంతో అందులో కొంత అరటి, మొక్కజొన్న పంటలను జయ కేశవ అనే రైతు పంటలు సాగు చేయగా మరొక రమణ అనే రైతు కొంత సాగు చేయడం జరుగుతుందని తెలిసింది. విలువైన భవంతులు కూడా నిర్మించడం జరిగినది. అక్కడ పంట సాగు చేస్తున్న రైతులను సిపిఐ పార్టీగా విచారించగా ఆ రైతు నేను 2003 సంవత్సరం నుంచి ఈ కంపెనీలో పనిచేస్తున్నాను. నాకు జీతాలు రానందున అగ్రిగోల్డ్ సంబంధించిన అధికారులు భూమి కి వాచ్మెన్ గా ఉంటూ ఇక్కడ ఉన్న బోర్లు గానీ పరికరాలు గాని దొంగలు నుంచి కాపాడాలని చెప్పి నన్ను రమణ ను ఇక్కడ వాచ్మెన్ గా పెట్టడం జరిగిందని అయితే మాకు జీతాలు రాలేదని సంబంధిత అధికారులను అడగగా భూమి సాగు చేసుకుని పంటలు పండించుకోండి అని చెప్పడంతో మేము పంటలు పండించుకుంటున్నాం అని చెప్పగా ఈ భూమి కోర్టులో ఉంది ఎలా సాగు చేస్తారని అడగగా ఖాళీ చేసి వెళ్లిపోమంటే వెళ్లిపోతాం మేము ఇక్కడే సాగు చేసుకోవాలని మాకైతే లేదు మేము చేసిన పనికి జీతాలు రానందున మేము ఇక్కడ భూమి సాగు చేసుకుంటున్నాం. అని రైతులు చెప్పడం జరిగింది. ఈ అగ్రిగోల్డ్ భూమిలో ఎక్కువ భాగం కంప చెట్లు, చింత చెట్లు, తుమ్మ చెట్లు వేపుగా పెరగడం జరిగినది. కావున ప్రభుత్వాధికారులు వెంటనే ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని. ఆ భూమి అన్యాక్రాంతకం కాకుండా చూడాలని చెప్పి భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు, పెద్దన్న, ఓబుల పతి, బాలు, సురేంద్ర,నడిపి నారాయణ, రమణ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677